నవభూమి
హైదరాబాద్
07 జులై,2025 సోమవారం పేజీలు:15
www.epaper.navabhoomi.in

# మారనున్న హైవేల రూపురేఖలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** జాతీయ రహదారులపై ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త చర్యలు తీసుకుంటోంది. రోడ్డుపై నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడిపే వారిని నియంత్రించేలా దేశంలోని పలు జాతీయ రహదారులను డిజిటల్, స్మార్ట్ హైవేలుగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణ పరిధిలో ఉన్న పలు కీలక రహదారులను కూడా డిజిటల్, స్మార్ట్ రోడ్లుగా మార్చనుంది. ఈ మేరకు ప్రతి రోడ్డుపైనా అత్యంత అధునాతనమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి.. వాటిని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో అనుసంధానం చేయనున్నారు. ఏఐతో అనుసంధానమైన కెమెరా వ్యవస్థను రాష్ట్ర పోలీసు, రవాణా శాఖకు అనుసం?ధానం చేస్తారు. దీంతో రోడ్డుపై వాహనం ఎలా వెళ్తోంది, ఎంత స్పీడ్‌తో వెళ్తోందనే విషయంతోపాటు సవ్య దిశలోనే వెళ్తోందా, లేదా అనేదీ తెలిసిపోతుంది. తద్వారా.. నిబంధనలను ఉల్లంఘించి వాహనం నడిపిన వారికి జరిమానా పడడంతోపాటు వాహన ప్రయాణ వీడియో కూడా ఫోన్‌కు వచ్చేస్తుంది. ఇప్పటికే ఢిల్లీ-గురుగ్రామ్‌ను కలిపే ద్వారక ఎక్స్‌ప్రెసవేపై ఏఐతో పనిచేసే సాంకేతిక విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇదే విధానాన్ని దేశంలోని ఇతర రహదారులతోపాటు తెలంగాణలోనూ అమలు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలోనూ డిజిటల్ హైవే పనులు అమల్లోకి వచ్చాయి. ప్రస్తుతం మొదటి దశలో భాగంగా హైదరాబాద్-నాగ్‌పూర్ మార్గం (ఎన్.హెచ్-44)లో స్మార్ట్ హైవే విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇది మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వరకు మొత్తం 591 కిలోమీటర్లు ఉంటుంది. తెలంగాణ పరిధిలో 251 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం ఇది టోల్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ (టీవోటీ) విధానంలో ఉంది. ఈ మొత్తాన్ని డిజిటల్ హై వేగా మార్చనున్నారు. తాజాగా ఈ బాధ్యతలు దక్కించుకున్న ఓ సంస్థ.. పనులు కూడా ప్రారంభించింది.

స్మార్ట్, డిజిటల్ హై వే ఏర్పాటులో భాగంగా.. రహదారిపై 360 డిగ్రీల కోణంలో పనిచేసే అత్యాధునిక సీసీ కెమెరాలను ప్రతి కిలోమీటర్‌కు (రెండు వైపులా) ఒకటి చొప్పున 251 కెమెరాలను అమర్చుతారు. మూల మలుపులు, వంకరలు ఉన్నచోట రెండు చొప్పున కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ప్రస్తుతం రోడ్లపై ఏర్పాటుచేసే వాటికంటే అత్యంత శక్తిమంతంగా ఈ కెమెరాలు ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పనిచేసే అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో వీటిని ఏర్పాటుచేస్తారు. ఇవి 24 గంటలూ రోడ్లపై నిఘా ఉంచుతాయి. వీటి పర్యవేక్షణకు ప్రత్యేక మానిటరింగ్ కేంద్రాలను హైవే పైనే ఒకటి, రెండు చోట్ల ఏర్పాటుచేయడంతోపాటు ప్రత్యేకంగా సిబ్బంది కూడా ఉంటారు. ఈ కెమెరాలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వ పోలీసు, రవాణా శాఖకు అనుసంధానం చేస్తారు. ఇవి ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను అంచనా వేస్తుంటాయి. రహదారిపై ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే వెంటనే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు లొకేషన్‌తోపాటు కిలోమీటర్ నంబర్‌తో కూడిన అన్ని వివరాలను వీడియోతో సహా పంపుతుంది. వెంటనే హైవేపై ఉండే అంబులెన్స్, సిబ్బంది అక్కడికి చేరుకుని అవసరమైన సాయం అందిస్తారు. అంతేకాదు.. స్పీడ్ డిటెక్షన్, రాంగ్ రూట్, ప్రమాదాల వీడియోను చిత్రీకరించడం వంటి పలు రకాల సేవలను వీటి ద్వారా అందించనున్నారు. ఫలితంగా రోడ్లన్నీ అత్యంత భద్రతగా ఉండడంతోపాటు ప్రమాదాలు తగ్గేందుకూ అవకాశం ఉంటుందని ఎన్‌హెచ్ఏఐ అధికారులు అంటున్నారు. త్వరలోనే హైదరాబాద్-నాగపూర్ హైవేపై ఈ సాంకేతిక విధానం అందుబాటులోకి రానుంది.

ప్రస్తుతానికి నాగపూర్-హైదరాబాద్ రూట్‌లో డిజిటల్ హైవే విధానం అందుబాటులోకి రానుండగా.. త్వరలో రాష్ట్రం గుండా వెళ్తున్న మరో మూడు జాతీయ రహదారులపైనా సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు కానుంది. ఈ మేరకు ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారిపై ఈ విధానాన్ని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. త్వరితగతిన పనులు పూర్తిచేసి రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల అధికారులను ఆదేశించారు. దీంతో రహదారిని ప్రారంభించేలోపు లేదా ఆ తరువాతనైనా డిజిటల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులు నిర్ణయించారు. ఇందుకు అవసరమైన పనిలో నిమగ్నమయ్యారు. ఇక కర్నూల్-రాయచూర్ మార్గంలోనూ స్మార్ట్ రోడ్డు విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నారు. హైదరాబాద్-విజయవాడ మార్గంలోనూ దీనిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం ఈ రహదారిపై అత్యధికంగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు 17 బ్లాక్‌స్పాట్‌ల వద్ద పలు రకాల పనులు చేపట్టగా.. అవి పలు దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. దీంతోపాటు ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసలను, ఆరు వరుసల రోడ్డుగా మార్చేందుకు డీపీఆర్ సిద్ధమవుతోంది. ఈ ప్రక్రియ పూర్తయ్యేలోపు.. ఈ రోడ్డుపైనా అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఏటీఎంఎస)ను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

రాష్ట్రంలోని పలు జాతీయ రహదారులతోపాటు రాష్ట్రానికే సూపర్ గేమ్‌చేంజర్‌గా భావిస్తున్న రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తరభాగంలోనూ ఈ సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకురానున్నారు. అంతేకాకుండా ఇక నుంచి రాష్ట్రానికి మంజూరయ్యే జాతీయ రహదారులను ఈ విధానంలోనే నిర్మించనున్నట్టు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు 6 వరుసలతో 161 కిలోమీటర్ల మేర నిర్మించబోయే ఉత్తరభాగంలో నిర్మాణ సమయంలోనే ఈ సాంకేతిక వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఇందుకు అవసరమైన వ్యవస్థలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే వివరాలను కూడా ఖరారు చేసినట్టు తెలిసింది.

# మోదీ ప్రభుత్వం విద్వేషాలని రెచ్చగొడుతోంది

- రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్
- తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావుకు మంత్రి పొన్నం లేఖ
- వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం
- అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ బీజేపీ చీఫ్ రామచందర్‌రావుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ(ఆదివారం) బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను మంత్రి పొన్నం ప్రస్తావించారు. కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తేలేని బీజేపీ నేతలు.. తమకు లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. మోదీ సర్కార్ మెగా ఫెయిల్యూర్స్ సంగతేందని రామచందర్‌రావుని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను అడుగడుగునా మోసం చేసిందని ఆరోపించారు. వాగ్దానాలతో ఊదరగొట్టడం విద్వేషాన్ని రెచ్చగొట్టడం అబద్ధాలను ఆవిష్కరించడం తప్ప మోదీ ప్రభుత్వం చేసిందేమి లేదని విమర్శించారు. అలాంటి మీరు మా సీఎంకి లేఖలు రాయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. గురువింద సామేతను గుర్తు చేసే విధంగా ఉన్న మీ లేఖ నవ్వు తెప్పిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ సెటైర్లు గుప్పించారు.

11 ఏళ్ల మోదీ పాలనలో బీసీలకు ఏం చేశారని మాజీ ఎంపీ వీ.హనుమంత్ రావు ప్రశ్నించారు. ఆదివారంగాంధీభవన్‌లో మీడియాతో హనుమంత్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు తొలి ఏకాదశి, పీర్ల పండగ శుభాకాంక్షలు తెలిపారు. మూడుసార్లు ప్రధానమంత్రి నరేంద్రమోదీనీ కలసి.. బీసీలకు వేర్వేరుగా మినిస్ట్రీ ఏర్పాటు చేయాలని కోరామని గుర్తుచేశారు. సీనియర్ కాంగ్రెస్ నేతలతో ఓబీసీలను పైకి తీసుకురావడానికి కర్ణాటకలో ఈ నెల(జులై) 15వ తేదీన సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య తనకు ఆహ్వానం పంపారని గుర్తుచేశారు హనుమంత్ రావు.

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎందుకు రైల్‌రోకో చేస్తుందో అర్థం కావడం లేదని హనుమంత్ రావు విమర్శించారు. తాము 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే కవిత అప్పుడు రైల్ రోకో చేయాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సామాజిక న్యాయ సమరభేరి సభ విజయవంతం అయిందని చెప్పుకొచ్చారు.

కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు ఎత్తివేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సూచించారని అన్నారు. ఏళ్ల తరబడి కాంగ్రెస్ కోసం కష్టపడిన వాళ్లకు పదవి ఇవ్వాలని పీఏసీ సమావేశంలో చెప్పారని హనుమంత్ రావు పేర్కొన్నారు.

# ఆటో కావాలా.. నమోదు చేసుకోండి!

**హైదరాబాద్-నవభూమి:** ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోల నమోదుకు రవాణా శాఖ పచ్చజెండా ఊపింది. రాష్ట్రంలోని ఆటో డీలర్ల వద్ద అర్హులైన వారు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించింది. ఈ మేరకు రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్ ఆదివారం డ్రైవర్లకు, డీలర్లకు పలు మార్గదర్శకాలు విడుదల చేశారు. నగరంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ క్రమంలోనే ఓఆర్‌ఆర్ లోపల ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎలక్ట్రిక్ ఆటోలకు అనుమతిస్తూ ఇటీవల ప్రభుత్వం జీవో 263 జారీ చేసింది. రాష్ట్రంలోని ఏ డీలర్ వద్దనైనా ఆటోలు కొనుగోలు చేయొచ్చని, డ్రైవింగ్ లైసెన్స్‌పై ఓఆర్‌ఆర్ లోపు నివసిస్తోన్న చిరునామా ఉండాలని పేర్కొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్‌కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి నివాళి

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. అతి పిన్న వయస్సులో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో మంత్రి గా పనిచేశారు. వివిధ హోదాల్లో సుదీర్ఘంగా కేంద్ర మంత్రిగా ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు.- కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి

## జై స్వరాజ్ పార్టీ కర్నూలు పట్టణ అధ్యక్షుడుగా సి.గోవింద్



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6-** జై స్వరాజ్ పార్టీ కర్నూలు పట్టణ అధ్యక్షుడుగా సి గోవింద్‌ను ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ ఆదివారం నియమించారు. తనను జై స్వరాజ్ పార్టీ కర్నూలు పట్టణ అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మనీంద్రా బాబు తదితరులకు గోవింద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు

## స్మారక యువజన సంఘం నూతన భవన నిర్మాణానికి రు.5లక్షల రూపాయల విరాళం ప్రకటించిన : ఎమ్మెల్యే చామకూర మాల్లారెడ్డి



**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపాలిటీలో చరిత్ర గల లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం వారు చేస్తున్న సోషల్ సర్వీస్ కిలాల్‌బహదూర్ స్మారక యువజన సంఘం నూతన భవన పునర్ నిర్మాణానికి తన వంతు సహాయంగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి రూ.5 లక్షలు రూపాయాలు ప్రకటించడంతో చాలసంతోషంగా ఉందని వారికి ఘట్కేసర్మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు

## నాచారంలో శ్రీసత్యభామ బిర్యాని సెంటర్‌ను ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి

**ఉప్పల్ -నవభూమి:** నాచారం ప్రధాన రహదారిపై క్రోమా డిజిటల్ ఎదురుగా నూతనంగా ప్రారంభించిన శ్రీ సత్యభామ బిర్యాని మొదటగా తానే బోనీ చేసి రుచి చూసి చాలా మంచి క్వాలిటీ బిర్యానీ ఉందని కితాబు ఇవ్వడం జరిగింది, ఇచ్చినటువంటి క్వాలిటీ భోజనం ప్రతిరోజు ఇచ్చేలా ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే సూచించడం జరిగింది,ఈకార్యక్రమంలో స్థానిక వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు, నాచారం డివిజన్ పుర ప్రముఖులు పాల్గొన్నారు,



# ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## ■ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద









**హైదరాబాద్ నవభూమి ప్రతినిధిజూలై 6:** రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల పౌరసరఫరాల శాఖ గోదాములో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలకు సమర్థవంతమైన ప్రజాపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, సొంత స్థలం కలిగి ఉండి అర్హత గల వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపజేసి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లు అందించడం జరుగుతుందని, చెన్నూర్ నియోజకవర్గంలో 12 వేల దరఖాస్తులు రాగా అర్హులందరికీ అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, ఇసుక మాఫియా పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, నీటి కరువు అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి బోర్ వెల్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఈ క్రమంలో కోటపల్లి ప్రాంతానికి 5 బస్సులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉచిత బస్సు పథకం ద్వారా రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యం కల్పించామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల రూపాయల పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడంతో మరిన్ని రకముల వైద్య సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయుల నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్, ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధరల దుకాణాల ద్వారా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ 3 నెలలకు సరిపడా సన్నబియ్యం ను ఉచితంగా అందించడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా పథకం ద్వారా రైతుల ఖాతాలలో 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు జమచేసి పెట్టుబడి సాయం అందించడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సి.సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో 500 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం 423 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. కోటపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 5 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. (ఎస్. సి. సి. ఎల్.) 2024- 25 నిధులతో ఏర్పాటు చేసిన సోలార్ ఆర్.ఓ. వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషిచేసి పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండల కేంద్రంలోని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై 44 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల వైశాల్యంలో మాత్రమే ఇంటిని నిర్మించుకోవాలని, ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సద్వినియోగం చేసుకొని నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. మార్కౌట్, బేస్మెంట్, లెంటల్, స్లాబ్ ఇతర నిర్మాణ దశలకు అనుగుణంగా లబ్ధిదారుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా పైప్ లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల ఏర్పాటు, నిర్వహణ అంశాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ ప్రాంతానికి మంజూరు అయిన 4 ఆర్. టి. సి. బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు ప్రభుత్వం అధికారుల సమన్వయంతో కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.







# గౌడన్న కుల వృత్తి జీవన పోరాటానికి నా మద్దతు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ – జూలై 6:(నవభూమి ప్రతినిధి)** భారతదేశం కుల వృత్తుల ఆధారిత గ్రామీణ వ్యవస్థకు గొడ్డలిపెట్టులాగా డబ్బే ప్రధానంగా కొంతమందిఇష్టారీతినవ్యవహరించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి .ఘట్కేసర్ మండలం కొర్రెముల అనుబంధంగా వెంకటాపూర్, చౌదరిగూడ, నారపల్లి గ్రామాలకు చెందిన గౌడ సోదరులు కల్లుగీత కార్మికుల జీవన ఆధారం అయిన తాటి చెట్లను నరికేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల చర్యలకు నిరసనగా గౌడన్నల నిరవధిక నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించిన సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వచ్చి ఇటువంటి చర్యలను అడ్డుకోకపోతే అంతరించిపోతున్న జాబితాలో తరతరాలుగా తెలంగాణ సంప్రదాయం అయిన కల్లు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ విషయంపై దృష్టి సారించి గౌడన్నలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు...ఈ విషయంపై ఆయన ఎక్సైజ్ అధికారులు మరియు కో ఆపరేటివ్ అధికారులతో మాట్లాడడం జరిగింది.

# నల్ల పోచమ్మ ఆలయ విగ్రహం ప్రతిష్టంలో పాల్గొన్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ – జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లోని కనక దుర్గ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ద్వారకా కాలనీలో నల్ల పోచమ్మ ఆలయంలోవిగ్రహప్రతిష్టకార్యక్ర విగమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.చెంగిచర్ల లో మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా పీర్ల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది





# కోదాడ మహిళల ఇంజనీరింగ్ కళాశాల (కెఐటిఎస్) నకిలీ పత్రాలు గుర్తింపు

- బయటపడ్డ విజిలెన్స్ సంచలన నివేదిక
- విద్యా వ్యవస్థలో పాలకుల నిర్లక్ష్యానికి ఉదాహరణ

**శ్రీనివాస్ రెడ్డి–నవభూమి ప్రతినిధి ప్రత్యేక కథనం**

సూర్యాపేట జిల్లా కోదాడలోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఫర్ ఉమెన్ (కెఐటిఎస్) కళాశాల అనేక అక్రమాలతో ఏర్పాటై పనిచేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సంచలన నివేదికలో బహిర్గతమైంది. నకిలీ భూమి పత్రాలు, ఫోర్జరీ నాలా ధృవీకరణలు, సృష్టించబడ్డ గిఫ్ట్ డీడ్ పత్రాలు వంటి అనేక దారుణమైన అక్రమాల ఆధారంగా ఈ కళాశాలకు జేఎన్టీయూ, ఏఐసీటీఈల నుంచి గుర్తింపులు ఎలా లభించాయన్నదే ప్రస్తుతం పెద్ద చర్చకు దారి తీసింది. విద్యా వ్యవస్థలో పాలకుల నిర్లక్ష్యానికి ఇది ఉదాహరణగా నిలిచింది. కళాశాల యాజమాన్యం జేఎన్టీయూ హైదరాబాద్, ఏఐసీటీఈ న్యూఢిల్లీలకు నకిలీ భూమి, భవన పత్రాలను సమర్పించి అక్రమంగా గుర్తింపు, అనుబంధాన్ని పొందినట్లు విచారణలో స్పష్టమైంది. రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజాల్ మున్సిపాలిటీకి చెందిన గింజల రమణారెడ్డి చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ విచారణ జరిగింది.


**నకిలీ భూ పత్రాలతో దరఖాస్తు:**

2008లో కెఐటిఎస్ కళాశాల స్థాపన కోసం కాకతీయ విద్యా సొసైటీ కరస్పాండెంట్ జేఎన్టీయూ హైదరాబాద్‌కు దరఖాస్తు చేసుకున్నారు. ఈ దరఖాస్తులో కోదాడ గ్రామ పరిధిలోని 10.29 ఎకరాల భూమికి సంబంధించిన డాక్యుమెంట్ నంబర్లు 9289/2007 (8.21 ఎకరాలు) మరియు 9309/2007 (2.08 ఎకరాలు)లను సమర్పించారు. ఈ పత్రాలలో విక్రేతలుగా ఈవీ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్లు జి. రమణారెడ్డి, పి. కృష్ణమూర్తిలను, కొనుగోలుదారుగా కాకతీయ విద్యా సొసైటీ ఛైర్మన్ ఎన్. సత్యనారాయణను పేర్కొన్నారు.

అయితే, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విచారించగా విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. సబ్ రిజిస్ట్రార్ నివేదిక ప్రకారం, కెఐటిఎస్ కళాశాల సమర్పించిన డాక్యుమెంట్ నంబర్లు 9309/2007 మరియు 9289/2007 వారి కార్యాలయంలో నమోదు కాలేదు. అంతేకాకుండా, సబ్ రిజిస్ట్రార్ రికార్డులలోని అసలు పత్రాల వివరాలు కెఐటిఎస్ సమర్పించిన వాటికి పూర్తిగా విరుద్ధంగా ఉన్నాయి. ఉదాహరణకు, డాక్యుమెంట్ నం. 9309/2007 అసలు ఎగ్జిక్యూటెంట్లు నాదిగూడెం గ్రామ నివాసితులు కాగా, కెఐటిఎస్ పత్రంలో ఈవీ రెడ్డి మెమోరియల్ డిగ్రీ కాలేజ్ కరస్పాండెంట్‌ను పేర్కొన్నారు. ఈ భూమి నాదిగూడెం గ్రామ పరిధిలో ఉన్నప్పటికీ, కళాశాల కోదాడలో ఉంది. దీంతో, కళాశాల యాజమాన్యం నకిలీ భూమి పత్రాలను సమర్పించి గుర్తింపు పొందిందనే ఆరోపణ నిరూపించబడింది.

**బోగస్ నాలా ధృవీకరణ పత్రం:**

కళాశాల యాజమాన్యం ఏఐసీటీఈకి సమర్పించిన భూమి మార్పిడి (నాలా) ధృవీకరణ పత్రం (ప్రొసీడింగ్స్ నం. D1/4687/2007, తేదీ: 26.12.2007) కూడా పూర్తిగా బోగస్ అని విచారణలో తేలింది. విజిలెన్స్ అధికారులు సూర్యాపేట ఆర్డీఓను సంప్రదించగా, 2007 సంవత్సరానికి సంబంధించిన పంపిణీ రిజిస్టర్‌లో ఈ ప్రొసీడింగ్స్ నంబర్ లేదని స్పష్టం చేశారు. నల్గొండ కలెక్టర్ కార్యాలయం కూడా ఈ పత్రం తమ కార్యాలయం నుండి జారీ కాలేదని ధృవీకరించింది. అంతేకాకుండా, ఈ పత్రంపై సంతకం చేసినట్లు పేర్కొన్న కె. మనోహర్ అనే వ్యక్తి నల్గొండ జిల్లాలో జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేయలేదని, పి. రాజారాం మాత్రమే ఆ సమయంలో పనిచేశారని కలెక్టర్ కార్యాలయం వెల్లడించింది. దీనితో, కాకతీయ విద్యా సొసైటీ ఛైర్మన్ ఆర్డీఓ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ నాలా ధృవీకరణ పత్రాన్ని సృష్టించి ఏఐసీటీఈకి సమర్పించారనే ఆరోపణ నిరూపితమైంది.


GOVERNMENT OF TELANGANA
GENERAL ADMINISTRATION (VIGILANCE & ENFORCEMENT) DEPART...
BACKGROUND:-

**గిఫ్ట్ డీడ్ సమయం పై అనుమానాలు:**

కెఐటిఎస్ కళాశాల 2008లో ప్రారంభమైనప్పటికీ, 2023, 24 విద్యా సంవత్సరానికి ఏఐసీటీఈ ఆమోద పొడిగింపు కోసం కళాశాల యాజమాన్యం డాక్యుమెంట్ నంబర్లు 2004/2009 మరియు 9706/2012లను సమర్పించింది. ఈ పత్రాలు గిఫ్ట్ డీడ్ ద్వారా కాకతీయ విద్యా సొసైటీ పేరుతో నమోదు చేయబడ్డాయి. అయితే, ప్రారంభంలో సమర్పించిన డాక్యుమెంట్ నంబర్లు 9309/2007 మరియు 9289/2007 ఇతరుల పేరుతో నమోదు చేయబడిన నకిలీ పత్రాలుగా తేలాయి. 2008లో కళాశాల ప్రారంభమైనప్పటికీ, 2012లో నమోదు చేయబడిన గిఫ్ట్ డీడ్ పత్రాన్ని సమర్పించడంపై విజిలెన్స్ విభాగం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.

**జేఎన్టీయూపై తీవ్ర విమర్శలు:**

ఫిర్యాదులు ఉన్నప్పటికీ, జేఎన్టీయూ హైదరాబాద్ కెఐటిఎస్ కళాశాలకు గుర్తింపు, అనుబంధాన్ని మంజూరు చేయడాన్ని విజిలెన్స్ నివేదిక తీవ్రంగా తప్పుబట్టింది. కళాశాల యాజమాన్యం పూర్తి యాజమాన్య పత్రాలను సమర్పించలేకపోయినప్పటికీ, ముఖ్యంగా నాలా ధృవీకరణ పత్రం, భూమి పత్రాలు నం. 9309/2007 (కళాశాలకు సంబంధం లేనివి) వంటి కీలక పత్రాలను సమర్పించనప్పటికీ, జేఎన్టీయూ అనుబంధాన్ని మంజూరు చేసిందని నివేదిక పేర్కొంది.

**సివిల్, క్రిమినల్ కేసులు నమోదు :**

ఈ అక్రమాలపై ఇప్పటికే పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. కూకట్‌పల్లి, కేతేపల్లి, కోదాడ పోలీస్ స్టేషన్లలో నీల సత్యనారాయణ, ఎన్. అరుణా దేవిలపై మోసం, నకిలీ పత్రాల సమర్పణ వంటి ఆరోపణలతో కేసులు నమోదయ్యాయి. హైకోర్టులో కూడా ఈ వ్యవహారంపై పిటిషన్లు దాఖలయ్యాయి.

ఈ నివేదిక ఆధారంగా, తెలంగాణ ప్రభుత్వం, ఉన్నత విద్యా శాఖ మరియు హోం శాఖలు తదుపరి చర్యలు తీసుకోవాలని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం సిఫార్సు చేసింది. జేఎన్టీయూ రిజిస్ట్రార్‌ను నీల సత్యనారాయణ, ఇతరులపై నకిలీ భూమి పత్రాలను సమర్పించినందుకు క్రిమినల్ కేసు నమోదు చేయాలని, పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసుల విచారణను వేగవంతం చేయాలని నివేదిక కోరింది. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల గుర్తింపు ప్రక్రియలో పారదర్శకతపై తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ క్రమంలో జేఎన్టీయూ అధికారులు ఈ మొత్తం వ్యవహారంపై ఏ నిర్ణయాలు తీసుకుంటారనేది వేచి చూడాల్సి ఉంది.

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసిన కృష్ణ నగర్,హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం

**ఉప్పల్ –నవభూమి** సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కాప్రా డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడ కృష్ణ నగర్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యులు. నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించారు. కాలనీ సమస్యలు డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా చేస్తా అని హామీ ఇచ్చారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ యుగెందేర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి విక్రమ్,కుమార్,జై కుమార్,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అంబీర్ చెరువు

- చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఎత్తు కెళ్లిన దొంగలు
- అధికారులు జోక్యం చేసుకోవాలంటూ స్థానికుల డిమాండ్

**కూకట్‌పల్లి, జూలై 6 (నవభూమి ప్రతినిధి):** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుండటంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు, చెరువు గట్టు మందు బాబులతో కళకళలాడుతోందని, మత్తుపదార్థాల వాడకం, బర్త్‌డే హంగామాలతో శాంతి భద్రతలకు ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి కమ్మితే మద్యం మత్తులో యువకులు గట్టు మీద హంగామా చేస్తుండగా, కొంతమంది జంటలుగా వచ్చి శృంగార ప్రదర్శనలు చేస్తుండటంతో కుటుంబాలు ఆ ప్రాంతానికి వెళ్లేందుకు భయపడుతున్నారు. మేమేమైనా అడిగామంటే ఎదురు దాడి చేస్తారేమోననే వారు భయం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ ల సాయం కోరినా స్పష్టమైన చర్యలు లేవని ఓ బాధితుడు చెప్పాడు. అంబీర్ చెరువును భద్రత పరంగా కాపాడేందుకు ఇరిగేషన్ శాఖ ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేసినా, దానిని రాత్రికి రాత్రే గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలుచోట్ల ఫెన్సింగ్ లేదన్నారు. ఇలాగే వదిలేస్తే మిగతా భాగాలూ



ఎత్తుకుపోతారని, సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**సీసీ కెమెరాలు కనిపించవు..**

చెరువు చుట్టూ ఉండాల్సిన సీసీ కెమెరాలు కనపడటం లేదని, ఉన్నవీ పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. భద్రత కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు పనిచేయక పోవడంతో అసాంఘిక శక్తులకు అవకాశంగా మారింది. అంబీర్ చెరువులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు. ఇరిగేషన్ శాఖ ఫెన్సింగ్ తిరిగి ఏర్పాటు చేసి, దొంగతనాలను నిరోధించేలా చర్యలు తీసుకోవాలి. పోలీసు శాఖ రాత్రి గస్తీలు పెంచి, మద్యం వాడకంపై నిఘా పెట్టాలి. కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, కుటుంబాలు సందర్శించేందుకు అనుకూల వాతావరణం కల్పించాలి.

## తిరుమల మిడోస్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు





**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మిడోస్ కాలనీ వాసుల యొక్క సమస్య లను జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసి వారికీ వివరించడం జరిగింది. అందుకు మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి



**కూకట్ పల్లి, జూలై 06, (నవభూమి ప్రతినిధి) :** యువత క్రీడలలో రాణించాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేసిన క్రీడా సామాగ్రిని ఆదివారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో యూత్ పిల్లలకు క్రీడా సామాగ్రి అందజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అధ్యక్షులవారు ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి. ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్, సాయి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## నేరేడ్ మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ

# కమిటీ నూతన చైర్మన్‌గా జిఎం రమేష్ నియామకం












**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ నూతన చైర్మన్ గా జిఎం రమేష్ నియమితులయ్యారు. ఆయనతోపాటు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గా ఏ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గంగాధరి కృష్ణ , కార్యదర్శిగా కొత్తింటి అశోక్ , సహాయ కార్యదర్శిగా బీవీ మనోజ్ , సీనియర్ అడ్వైజర్ గా ఎల్ విజయ్ కుమార్ లను నియమిస్తూ ఆలయ కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం ఆలయంలో అధ్యక్షులు బి ఎం రాజారామ్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో సభ్యుల హర్షధ్వనుల మధ్య ఏడుగురు కొత్తవారిని నియమించారు. అనంతరం నూతనంగా నియమితులైన వారి చేత ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారామ్, ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు లు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన జి యం రమేష్ మాట్లాడుతూ ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా రాజగోపురం నిర్మాణం పూర్తి చేసి పీఠాధిపతుల తో ఘనంగా ప్రారంభోత్సవం చేశామని అన్నారు. అయితే ఆలయంలో ( ఆధునీకరణ ) పనులు రెన్యూవేషన్ చేసి ఆలయంలో ఉన్న 18 స్తంభాలకు ( పిల్లర్లు ) కు దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠం లకు సంబంధించిన అమ్మ వార్ల విగ్రహాలను ఇక్కడి స్తంభాలపై ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని శ్రావణమాసంలో చేపడుతామని అన్నారు. అలాగే శ్రీ శివపార్వతుల కళ్యాణ మండపాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్మించాలని సంకల్పించి నట్లు జిఎం రమేష్ పేర్కొన్నారు. కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అడ్వైజర్ ఇ గణేష్ కార్యనిర్వాహణ కార్యదర్శులు బి సువర్ణ లక్ష్మి , జే శివకుమార్ , ఏ సంతోష్ కుమార్, కోశాధికారి వేదవ్రత్ , సభ్యులు ఎన్ సుమంత్ , ఆలయ కమిటీ మేనేజర్ నవీన్ కుమార్ వేద పండితులు పాల్గొన్నారు .

# ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీకి జన్మదిన వేడుకలు

- దమ్మాయిగూడ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రశాంతి

**దమ్మాయిగూడ, జులై6,(నవభూమి న్యూస్):** భారతీయ జనసంఘ్,భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా శతకోటి వందనాలతో నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రశాంతి మేడం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రగతి నగర్ కాలనీలో అరుణ శ్రీ ముత్తయ్య సారధ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కౌకుంట్ల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు తోట నరేష్ లు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని బిజెపి శ్రేణులు, ముఖ్యంగా మహిళా మోర్చా నాయకులు, సోదరీ సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రొట్టం ప్రశాంతి సురేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు, బిజెపి పార్టీ దమ్మాయిగూడ మున్సిపాలిటి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు, కృతజ్ఞతలు తెలియజేశారు.



# జగజీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్





**కూకట్‌పల్లి, జూలై 6 (నవభూమి ప్రతినిధి):** దేశానికి ఉపప్రధానిగా సేవలందించిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జీవితం యువతకు ఆదర్శనీయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం ఆయన 38వ వర్ధంతిని పురస్కరించుకుని బాలానగర్ చౌరస్తాలో ఉన్న జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ...అట్టడుగు వర్గాలకు న్యాయం కల్పించేందుక, అంతా కృషి చేసిన జగజీవన్ రామ్ సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడవగా నిలిచారన్నారు. దేశ అత్యున్నత పదవుల్లో ఒకటైన ఉపప్రధాని స్థాయికి ఎదిగిన ఆయన జీవితం ప్రతి యువకునికి ప్రేరణగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య, శ్రీకాంత్ పటేల్, శివకుమార్ గౌడ్, మధు గౌడ్, యుగేందర్, ప్రసన్న కుమార్, రామ్మోహన్ రావు, మధుసూదన్ పాల్గొన్నారు

# జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** జూలై 9న జరిగే దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి :సిఐటియు ఏఐటియుసి ఘట్కేసర్ లోని సిపిఎం పార్టీ ఆఫీసులోసిఐటియుఏఐటియుసి సిపిఎం సిపిఐ నాయకులు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 29 లేబర్ కోడ్ లను కుదించి నాలుగు లేబర్ కోడ్లను తీసుకోవస్తువున్న బిజెపి ప్రభుత్వాన్ని ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని దీనివలన దేశంలో ఉన్న కార్మికులు అందరూ ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.ఈ మండలంలో ఉన్న అన్ని రంగాల కార్మికులు మున్సిపల్ అంగన్వాడీల, ఆశ వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు ,డీసీఎం రంగా కార్మికులు ఆటో క్యాబ్ డ్రైవర్సు వివిధ రంగాల కార్మికులు కంపెనీలలో పనిచేసే కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని మోదీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సి.ఐ.టి.యు సీనియర్ నాయకులు చింతల యాదయ్య, సి.పి.యం మండల కార్యదర్శి యన్.సబిత, ఎ.ఐ.టి యు.సి రాష్ట్ర నాయకులు కల్లూరి జయచంద్ర, సి.పి.ఐ.మండల కార్యదర్శి లొట్టి ఈశ్వర్, సి.పి.ఎం మండల కమిటీ సభ్యులు కడమంచి యాదగిరి సి.పి.ఐ నాయకులు కె.సంజీవ కార్మికులకు పిలుపునిచ్చారు

# ఏక్ దేశ్ మే దో ప్రధాన్.. దో నిషాన్.. దో విధాన్.. నహీ చలేగా

- 370 ఆర్టికల్ రద్దు కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు
- హఫీజ్ పేటలో "డా.శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్"
- శేరిలింగంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకుల ఘన నివాళి



**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 6:** ఏక్ దేశ్ మే దో ప్రధాన్.. దో నిషాన్.. దో విధాన్.. నహీ చలేగా నహీ చలేగా అంటూ నినదించిన జాతీయతావాది డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు పిలుపునిచ్చారు. గొప్ప జాతీయతావాది, ప్రముఖ న్యాయవాది, మాజీ మంత్రి, మాజీ వైస్ ఛాన్సలర్, విశిష్ట విద్యావేత్త, ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రానికీ లేని ప్రత్యేక చట్టాలను ఆర్టికల్ 370 రూపంలో అప్పటి ప్రధాని నెహ్రూ కల్పించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ధీశాలి అని కొనియాడారు. 370 అధికరణను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని కొనసాగించారని తెలిపారు. భారత మొదటి ప్రధాని నెహ్రూ అనాలోచిత నిర్ణయాలు, తప్పుడు విధానాలు, హిందూ శరణార్థుల విషయంలో వ్యతిరేక ధోరణిని నిరసిస్తూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారని అన్నారు. దేశ సమైక్యత కోసం తన ప్రాణాలనే అర్పించిన శ్యామ ప్రసాద్ ముఖర్జీ అడుగుజాడల్లో నేటి సమాజం నడవాలని కోరారు. హఫీజ్ పేట డివిజన్ బిజెపి అధ్యక్షుడు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో శ్యామప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ కర్లపూడి రాఘవేంద్రరావు, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి, మాజీ కౌన్సిలర్ రమణయ్య, బిజెపి నాయకులు సత్యనారాయణ రాజు, వెంకటేశ్వర్లు, రాజు ముదిరాజ్, రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయంలోనే నియోజకవర్గం అభివృద్ధి

- మాజీ ఎంపీపీ కృపేష్
- గత 18 నెలల్లో కాంగ్రెస్ ఒరగబెట్టిందేమి లేదు
- స్థాయి మరిచి మంచిరెడ్డిపై కాంగ్రెస్ నాయకుల విమర్శలు



**ఇబ్రహీంపట్నం, జులై 6 (నవభూమి ప్రతినిధి):** గత 15 ఏళ్ల కాలంలోనే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటు పడుతోందని మాజీ ఎంపీపీ పీ కృపేష్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 18 నెలల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఒక్క రూపాయి అభివృద్ధి జరగలేదని అన్నారు. లింగంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి డబుల్ బెడ్ రూం ఇళ్లు సందర్శించి సౌకర్యాలు కల్పించాలని కోరారు తప్ప ఎలాంటి తప్పుడు మాటలు అనలేదని చెప్పారు. స్థాయి మరిచి కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే మెప్పు కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాయకత్వాన ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చెందిందని అన్నారు. ఇబ్రహీంపట్నం కట్ట వెడల్పు చేసి యాక్సిడెంట్లు జరగకుండా చేశారని గుర్తు చేశారు. గతంలో తాము శంకుస్థాపన చేసి అభివృద్ధి చేస్తే ఇప్పుడు ప్రారంభోత్సవాలు చేస్తూ వారే అభివృద్ధి చేసినట్లు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కొత్తగా నిధులు తెచ్చింది ఏమి లేదని, నియోజకవర్గంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం అయ్యిందని.. రైతు భరోసా, రైతు బంధు రావడం లేదని చెప్పారు. రుణ మాఫీ ఎక్కడ జరగలేదని, ఇచ్చిన హామీలు నెరవేరడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం బాగోతం 18 నెలలలో మొత్తం ప్రజలకు అర్థం అయిందని, మంచిరెడ్డి కిషన్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గం ప్రజలకు ఆరు గ్యారటీలు అమలు అయ్యే వరకు ప్రభుత్వన్ని వదిలేది లేదని, వచ్చే ఎన్నికల్లో గ్రామాలకు వెళితే ప్రజలు మీకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ మండల అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, మంగల్ పల్లి సొసైటి చైర్మన్ మహేందర్ రెడ్డి, దాడుమైలారం సొసైటి చైర్మన్ బిట్ల వెంకట్ రెడ్డి, దేరంగుల నరసింహ, నందికొండ భాస్కర్ రెడ్డి, బూడిద నర్సింహా రెడ్డి,గోపాల్, సామల శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యువ నాయకులు నిట్టు జగదీష్, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మహంకాళి నగర్‌లో డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్‌పల్లి, జూలై 6, (నవభూమి ప్రతినిధి):** 124 డివిజన్ తులసి వనం ఎదురుగా ఉన్న పెట్రోలు పంప్ వెనుక మహంకాళి నగర్ కాలనీలో గత ఐదు రోజులుగా డ్రైనేజ్ నీళ్లు పొంగిపొర్లుతున్నాయి. గాజుల రామారం నుండి కూకట్‌పల్లి హెచ్‌బీకి వెళ్లే యూఎంసీసీ మార్గంలో డ్రైనేజ్ నీరు రోడ్డుపై ప్రవహించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక, పలు ఇళ్లలోకి ఈ నీరు ప్రవేశించడంతో స్థానికులు అసహనానికి గురవుతున్నారు. సమస్యను తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. సమస్య తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అడిగి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మునిసిపల్ అధికారుల వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, కళ్యాణ్, రాము, శ్రీనివాస్, రాజు, అరవింద్, వెంకటేశ్వర్ రావు, బాలస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** దేశ సామాజిక న్యాయం సాధనకు గొప్ప కృషి చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ లో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య ,సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్,జంపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్‌నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో ఆర్కే బాక్స్ క్రికెట్ అండ్ నెట్స్ ని ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు,అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా తమ సొంత కాళ్లపై నిలబడాలన్న గొప్ప సంకల్పంతో ముందుకు రావడం ఎంతో సంతోషమని ,బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసుకున్న కేదారని అభినందిస్తూ మునుముందు తనకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాలని తెలుపుతూ వారు ఏర్పాటు చేసుకున్న బాక్స క్రికెట్ అండ్ నెట్స్ దినదిన అభివృద్ధి చెందాలని వారికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు, ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, యువకులు, పేద ఎత్తున పాల్గొన్నారు

## ఎర్రుపాలెంలో ఘనంగా పీర్ల ఊరేగింపు

**ఎర్రుపాలెం, నవభూమి, జూలై 6:** మండల కేంద్రంలో ముస్లింలు సోదరులు మొహరం పండుగనుఆదివారంభక్తిశ్రద్ధలతోఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా పీరీల ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ముస్లింసోదరులకు స్నేహితులు, శ్రేయోభి లాషులు,వివిధ పార్టీల నాయకులు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమతపెద్దలుమౌల్వా, ఇస్మాయిల్, షంషుద్దీన్, మైసూర్, పీరా తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శప్రాయం

■ బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, జూలై 6, (నవభూమి ప్రతినిధి):** సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితమైన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలు ఆదర్శప్రాయమని బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. మాజీ ఉపప్రధానిగా దేశానికి సేవలందించిన జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పీజేఆర్ నగర్ ఎల్లమ్మబండ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల ప్రజలకు గౌరవభరితమైన స్థానం కల్పించడంలో జగ్జీవన్ రామ్ గారి పాత్ర అమోఘం అన్నారు. వారి జీవితం నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాములు గౌడ్, రాజు, అరవింద్, స్వామి, రాము, బాలస్వామి, కృష్ణ, కళ్యాణ్, రహీం, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 8న కట్ట మైసమ్మ దేవాలయం వద్ద బోనాలు

■ జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో

■ ప్రముఖులను ఆహ్వానించిన జేఏసీ నేతలు





**ఉప్పల్ -నవభూమి:** ఈనెల 8న లోయర్ ట్యాంక్ బండ్ లోని కట్ట మైసమ్మ దేవాలయం వద్ద జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో బోనాలు నిర్వహిస్తున్నట్లు జేఏసీ కన్వీనర్, తెలంగాణ జన సమితి కార్మిక విభాగం కన్వీనర్ ఆకుల శ్రీనివాస్ వెల్లడించారు. ఆషాడ మాస బోనాలను పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఔట్సోర్సింగ్ కార్మికులు పెద్ద ఎత్తున ఈ బోనాల ఉత్సవాలను మంగళవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆషాడ మాస బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరుకారున్నారని శ్రీనివాస్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, జిహెచ్ఎంసి కమిషనర్, తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య, స్థానిక కవాడిగూడ గాంధీనగర్ కార్పొరేటర్లు అతిథులుగా రానున్నారని ఆయన వెల్లడించారు. ఆదివారం వి హనుమంతరావు ని కలిసి ఆహ్వాన పత్రాన్ని కార్మిక నాయకులు అందజేశారు.. కావునా జిహెచ్ఎంసి కార్మికులు తెలంగాణ వాదులు, తెలంగాణ జన సమితి కార్మిక విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో ఔట్సోర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ జహీర్, ప్రధాన కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధితో నలుగురికి ఉపాధి కల్పించాలి

■ ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి






**ఇబ్రహీంపట్నం, జులై 6 (నవభూమి ప్రతినిధి):** యువత స్వయం ఉపాధి పొందుతూ నలుగురికి ఉపాధి అవకాశం కల్పించాలని టీపీసీసీ సభ్యులు, ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బూర శివ గౌడ్ ఏర్పాటుచేసిన మన ఫాస్ట్ ఫుడ్, బిర్యాని సెంటర్ ను మర్రి నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగ అన్వేవేషణలో కాలయాపన చేయకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని ఎదగాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగాలు పొందడం కష్టతరం అయిందని చెప్పారు. యువత కాలయాపన చేయకుండా స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని చెప్పారు. హోటల్లో పరిశుభ్రత పాటించి వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరసమైన ధరలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల కమలాకర్ రెడ్డి, సదానందం, ప్రదీప్ రెడ్డి, మూర్తి, ఐలేష్ యాదవ్, మహేష్ గౌడ్, శ్రీనివాస్, బాలరాజ్, ధనరాజ్, చరణ్, భరత్, మధు తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక చింతల్ బస్తీలో 210 వారం జ్ఞాన మాల



**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** తార్నాక చింతల్ బస్తీలో ప్రతి ఆదివారం నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తూ210 వ వారం జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హరిబాబు లక్ష్మణ్ గూడ నర్సింగ్ రావు గూడ యాదగిరి ఆనంద్ వి మల్లేశం ఎండి అప్సర్ బాయ్ పి నర్సింగరావు ఎల్ భాస్కర్ యొక్క కార్యక్రమాన్ని విజయవంత చేశారు.

## ఉప్పల్ పద్మావతీ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

### ప్రారంభించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్‌లోని అదివారం పద్మావతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ ను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఉప్పల్ డివిజన్ లోని అన్ని కాలనీలలో కమ్యూనిటీ హాళ్లను నిర్మాణం చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పద్మావతి కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మోదుగు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,అరవింద్ శ్రీనివాస్,సల్ల ప్రభాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మధు,శ్రీధర్ రెడ్డి, ప్రొఫెసర్ బిక్షం,వట్టపల్లి శ్రీనివాస్, తుమ్మల దేవేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్,కృష్ణ, గూడూరు నరసింహ రెడ్డి,ఎల్ ఎస్ ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి,బుచ్చిరెడ్డి,రమేష్,విజయ రాములు,సుబ్బారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,అభి, ఆంజనేయులు,కాలనీ వాసులు పాల్గొన్నారు

## విజయవంతంగా ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ

### జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్

**గుండాల జులై 6 నవభూమి:** పాల్వంచ వేదికగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ ఈ ఏర్పాటు చెయ్యడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లా వ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

# ఇస్కాన్ ఆధ్వర్యంలో జగన్నాథ రథయాత్ర

- రంగనాథ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు
- పాల్గొన్న మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు
- గోపన్‌పల్లిలో ఇస్కాన్‌కు 6వేల గజాల స్థలం కేటాయింపు

**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూలై 6:** ఇస్కాన్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి ప్రాంతంలో నిర్వహించిన జగన్నాథ రథయాత్ర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. గోపన్ పల్లెలోని శ్రీశ్రీశ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు వి.గంగాధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల నుండి గోపన్ పల్లి రంగనాథ దేవాలయం మీదుగా గోపన్ పల్లి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ వరకు రథయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. గోపన్ పల్లిలో ఇస్కాన్ సంస్థకు కేటాయించిన ఆరు వేల గజాల స్థలానికి సంబంధించిన జీ.ఓ. పత్రాలను మంత్రి చేతుల మీదుగా సంస్థ ప్రతినిధులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కేటాయించిన స్థలంలో ఇస్కాన్ సంస్థ ఆలయం, వేద పాఠశాల, గోశాల, ఆధునిక భారీ వంటశాల నిర్మించనున్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని, దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించాలని మంత్రి కొండా సురేఖ కోరారు. శ్రీకృష్ణ పరమాత్ముడి నామస్మరణతో నగరం పులకరించిందని, జగన్నాథ రథయాత్ర ఆద్యంతం ఆధ్యాత్మికతను ద్విగుణీకృతం చేసిందని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. హరే కృష్ణ, హరే రామ భజనలు, నృత్యాలతో భక్తులు పారవశ్యం చెందారు. వివిధ దేశాల నుంచి విచ్చేసిన ఇస్కాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. పలు మఠాలకు చెందిన స్వామీజీలు పాల్గొని కృష్ణ భజనలు, కీర్తలను ఆలపించారు. కోలాటాలు, నృత్యాలు, భజనల మధ్య రథయాత్ర అత్యంత వైభవంగా కొనసాగింది. ఈ జగన్నాథ రథయాత్ర మహోత్సవంలో ఇస్కాన్ సంస్థ ప్రతినిధి భక్తి పద్మ సౌరభ్, ప్రచారక్ స్వామి మహారాజ్, ఇస్కాన్ సంస్థ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులతో పాటు నాయకులు వేణుగోపాల్ రెడ్డి, సురేష్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, మంత్రిప్రగడ సత్యనారాయణ, మర్రాపు గంగాధర్ రావు, గోపరాజు శ్రీనివాసరావు, రాజేందర్, శ్రీను, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.









## సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కుల్కర్ని స్వరూప కు రూ. 1,40,000/-, గొడుగు రాజు కు 60,000/-, తన్గల్లీ కృప రాజు కు రూ.60,000/-ల చెక్కులు పంపిణి చేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. పలు ఆహ్వానాలు,వినతిపత్రాలను స్వీకరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. సిఎంఆర్ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు ఆపదకాలంలో భరోసా నిలుస్తుందన్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ ప్రెసిడెంట్ కందాడి సుదర్శన్ రెడ్డి, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి



మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, మాజీ కౌన్సిలర్ రంగారావు, మోటి శ్రీనివాస్ లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మొహరం సందర్భంగా పీర్లను సందర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు

**కూకట్‌పల్లి, జూలై 6 (నవభూమి ప్రతినిధి):** పవిత్ర మొహరం పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని దీనబందు కాలనీలో ఏర్పాటు చేసిన పీరులను శనివారం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు దర్శించుకున్నారు. మొహరంను శాంతి, సహనానికి ప్రతీకగా గుర్తిస్తూ స్థానిక ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అఖిల భారతదేశంలోని మతసామరస్యానికి మొహరం పండుగ గొప్ప నిదర్శనం అన్నారు. ప్రతి మతానికీ గౌరవం ఇచ్చే తత్వమే తెలంగాణ ప్రజాస్వామ్యానికి బలంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజియా బేగం, చందు పాషా, లలాన్, చాంద్, ఇబ్రహీం, హైదర్, పాషా, హైదర్ తదితరులు పాల్గొన్నారు. స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు, ముస్లిం ప్రజలు పాల్గొని పీరుల వద్ద ప్రార్థనలు చేశారు. నిర్వాహకులు మొహరంను



ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం భూమి పూజలో పాల్గొన్న తోటకూర వజ్రేష్ యాదవ్




**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** ఘటకేసర్ మున్సిపాలిటీ పరిధిలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం వారి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గారితో కలిసి భూమి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో, ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు బాబు జగ్ జీవన్ రామ్ : కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆయన విగ్రహనికి మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూఅణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ . స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీ మన్నారు. ఈకార్యక్రమంలోమేడ్చల్నియోజకవర్గంలో అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ ఛైర్మెన్ మల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# నేడు ఎర్రమంజిల్ ఆర్ అండ్ బి ప్రధాన కార్యాలయంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష సమావేశం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** ఆర్ అండ్ బి శాఖ వానకాలం కు సన్నద్ధం, హ్యామ్ రోడ్లు,ఇతర ఆర్ అండ్ బి పనులకు సంబంధించి సుదీర్ఘ సమావేశం నిర్వహిస్తారు. ఈ సమావేశానికి ఆర్ అండ్ బి ఈఎన్సి,సి.ఈ లు,ఎస్.ఈ లు,ఈ.ఈ లు, డి.ఈ లు కొత్తగా నియామకమైన ఏయిలు హాజరవుతారు. కొత్తగా ప్రమోషన్, పోస్టింగ్స్ పొందిన వారికి,కొత్తగా నియామకమైన వారికి మంత్రి దిశానిర్దేశం చేస్తారు రివ్యూ అనంతరం మంత్రి మీడియా బ్రీఫింగ్ ఉంటుంది.

# చెంచులకు ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి

- చెంచులకు 13 వేల ఇందిరమ్మ ఇండ్లు
- గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 9 వేల ఇందిరమ్మ ఇండ్లు
- రేపు మున్ననూర్‌లో మంజూరు పత్రాలు అందజేయనున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** హైదరాబాద్ :- సమాజంలో అత్యంత వెనుకబడిన చెంచులు దశాబ్దాల పాటు సొంత ఇండ్లకు నోచుకోలేదని వారి సొంతింటి కలను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సాకారం చేస్తుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఉట్నూరు, భద్రాచలం, మున్ననూర్, ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ( ఐటిడిఎ)ల పరిధిలోని 21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్ధతిలో 13,266 చెంచు కుటుంబాలను ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో శాశ్వత గృహాలను నిర్మించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పలు సందర్భాలలో సూచించడం జరిగిందని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అనేక సందర్భాలలో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి, ముఖ్యంగా వారి నివాస గృహాల నిర్మాణంపై అనేక సూచనలు చేశారని గవర్నర్ ముఖ్యమంత్రి సూచనలు సలహాల మేరకు గిరిజన ప్రాంతాల్లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో భాగంగా సోమవారం నాడు అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్‌లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్వయంగా తానే అందజేస్తున్నట్లు తెలిపారు. అడవులను నమ్ముకొని జీవించే గిరిజనులలో చెంచులు ఒక జాతి అని. వీరు అడవుల్లో వేటాడటం, అటవీ ఫలసాయం సేకరించి అమ్ముకొని జీవనం సాగిస్తున్నారని . చిన్నచిన్న గుడిసెలు తప్ప వీరికి పక్కా ఇల్లు ఎలా ఉంటుందో ఊహకు అందని విషయమని, అలా అని ఆ అడవి ప్రాంతాల్ని వదలి వారు బతక లేరు. అందుకే వీరు జీవించే ప్రదేశంలోనే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని. దశాబ్దాలుగా ఏ ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన కూడా చేయలేదన్నారు. ఉట్నూరు ఐటిడిఎ పరిధిలో ( 10, 836ఇండ్లు) మంచిర్యాల 157, నిర్మల్ 153, ఆసిఫాబాద్ 3371, బోథ్ 163, ఖానాపూర్ 2257, సిర్పూర్ 227, అదిలాబాద్ 2848, బెల్లంపల్లి 223, భద్రాచలం ఐటిడిఎ పరిధిలో అశ్వరావుపేట 274, మున్ననూర్ చెంచు స్పెషల్ ప్రాజెక్ట్ లో ( 2156) అచ్చంపేట్ 785, మహబూబ్‌నగర్ 245, పరిగి 63, తాండూర్ 174, కొల్లాపూర్ 105, కల్వకుర్తి 120, వికారాబాద్ 63, దేవరకద్ర 64, నాగార్జునసాగర్ 17, మొత్తంగా 13,266 ఇండ్లను చెంచులకు మంజూరు చేస్తున్నామని ప్రకటించారు. ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నామని, అయితే ఐటిడిఎ పరిధిలోని గిరిజన నియోజకవర్గాలకు అదనంగా 500 నుంచి 700 ఇండ్ల చొప్పున 8750 ఇండ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. గిరిజన ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిర్మాణ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు.

# దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ వద్ద నెలకొన్న హిందు దేవాలయం సమస్యను పరిష్కరించడానికి కృషి

- ఎంపి ఈటేల రాజేందర్,
- పోలీసుల నుంచి రక్షణ కల్పించాలి







**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ డబల్ బెడరూమ్ నందు నిన్న నెలకొన్న హిందూ ఆలయం వివాదం పోలీస్ కేసు విషయంలో ఎంపీ ఈటల రాజేందర్‌ని దుండిగల్మున్సిపల్బిజేపీఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందిగత50సంవత్సరాల క్రితం రైతు తనపొలంలోస్థాపించుకొన్న గ్రామ దేవతలు రెండు గుడుల స్థలాన్ని ముస్లింలు వచ్చి అక్రమంగా ఆక్రమించే విషయంలో వివాదం తలెత్తి పోలీస్ లు కేసు నమోదు చేయడం జరిగింది దుండిగల్ గ్రామస్థులు కాలనీవాసులుఅమ్మవారినిప్రతిష్టించుకునిగుడిసెవేసిఎప్పటినుండోపూజించుకొంటున్నారువిగ్రహంతొలగించాలని పోలీస్ లు కాలనీ వాసులను భయభ్రాంతులకు గురించేస్తున్నారు పోలీస్ ల నుండి రక్షణ కల్పించి కలెక్టర్ నుండి ఆలయ నిర్మాణానికి అనుమతి ఇప్పించాలని ఎంపీ ఈటల రాజేందర్ ని కోరడం జరిగిందిఎంపీ వెంటనే ఏసీపీకి కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి గోనె మల్లారెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, డి సీతారాంరెడ్డి, ఆకుల విజయ్,తలారి రాజ్ కుమార్,శ్రీధర్ గౌడ్,విష్ణు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ చర్ల మండలం అధ్యక్షులుగా మచ్చ రాజా

**చర్ల జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కూరపాటి వీర్రాజుమాదిగ అధ్యక్షత వహించగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా మాదిగ మాది గొప్ప కులాల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూనే అణగారిన కులాల హక్కుల సాధన కోసం వాళ్లకు, వికలాంగులు వృద్ధులు వితంతు పెన్షన్ల పెంపు కోసం, ఆరోగ్యశ్రీ సాధన కోసం, బియ్యం కోట పెంపు కోసం, సమాజంలో పేదల హక్కుల కోసం పోరాటం చేసినటువంటి ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం మాదిగలతో పాటు అణగారిన కులాల ఆత్మగౌరవం హక్కులు సమన అవకాశాల కోసమేనని గుర్తు చేశారు. ఆదివారం ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయి అన్న వైద్యం కార్పొరేట్ హాస్పిటల్లో దక్కుతుందన్న అది ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని అన్నారు. ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు.

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేంద్ర ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరిన అక్కపల్లి నవీన్ రెడ్డి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో అక్కపల్లి నవీన్ రెడ్డి బిజెపి పార్టీలో చేరారు .133 డివిజన్ అక్కపల్లి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు యువకులు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో ఆదివారం చేరారు బిజెపి పార్టీకి యువకుల అండ ఉంటుందని నవీన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ మల్లారెడ్డి భాను ప్రకాష్ అజయ్ రెడ్డి కార్తీక్ గౌడ్ మల్లికార్జున గౌడ్ దండుగుల వెంకటేష్ ,మాణిక్య రెడ్డి రామ్ రెడ్డి, మల్లిక ,ముయ్యి సుజాత, చింతల మాణిక్య రెడ్డి, కరుణశ్రీ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చేర్ల ఎల్లమ్మ ఆలయానికి రు.1-5లక్షల రూపాయలు విరాళం ఇచ్చిన ఆలయం ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - నవభూమి ప్రతినిధి, జూలై 6::** నిజాంపేట్ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో శ్రీ శ్రీ శ్రీ చెర్ల ఎల్లమ్మ ఆలయానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆలయం ధర్మ కర్త కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీ శ్రీ శ్రీ చెర్ల ఎల్లమ్మ ఆలయానికి రు.1లక్ష 5వేల రూపాయలు విరాళం ఇచ్చిన ఆలయ ధర్మ కర్త కొలను శ్రీనివాస్ రెడ్డి ,ఈ కార్యక్రమం లో లీడర్ నర్సింహ రెడ్డి తో పాటు, ఆలయం కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## రాయిండ్ల వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**తిరుమలయపాలెం నవభూమి జూలై 06-** పిండిప్రోలు గ్రామంలో మన గౌడ సంఘానికి దాదాపు సుమారుగా 20 సంవత్సరాలుగా షేక్ సింధు గా సేవలు అందించిన రాయిండ్ల. వీరస్వామి ఆదివారం అనారోగ్యంతో మరణించాడు. అది తెలుసుకున్న గౌడ్ సంఘం వారు అందరూ ఆయనకు దహన ఖర్చులకు 10000/ పదివేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు .ఈ యొక్క కార్యక్రమంలో చావగాని . ఉపేందర్, చామకూరి. వీరభద్రం, చామకూరి. రాజు చామకూరి. శ్రీనివాస్, పరికపల్లి బుచ్చి రాములు, ఊడుగుల. బిక్షం, తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు

# ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

■ కుత్బుల్లాపూర్ -గాజులరామరంలో డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు









**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** రాజనీతజ్ఞుడు, జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 120వ జయంతి సందర్భంగా నిజాంపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట లోని హనుమాన్ టెంపుల్ వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ 1901 జులై 6న వెస్ట్ బెంగాల్లోని కలకత్తాలో జన్మించిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీభారతదేశం యొక్క ఐక్యత, భారతదేశ ప్రజల కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం జాతీయవాద రాజకీయాలలో హిందూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లడానికి భారత జనసంఘ ను స్థాపించి ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ దో విధాన్ నహి చలేగా అనే నినాదంతో జమ్మూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రాతిపత్తిని కలిగించే ఆర్టికల్ 370 నీ కాంగ్రెస్ పార్టీ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించారని తను నమ్మిన సిద్ధాంతంతోనే ప్రస్తుత భారతీయ జనతా పార్టీ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వం లో ముందుకు వెళుతుందని రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో కూడా కాషాయ జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకై భారతీయ జనతా పార్టీ నాయకులుకార్యకర్తలునిరంతరంకృషిచేస్తున్నారని అందులో భాగంగానే గతంలో నిజాంపేట్లోనిజడ్పీహెచ్ఎస్ శ్రీరాములకుంట పార్కులో మొక్కలు నాటడం జరిగిందని ఈరోజు ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్రా అధికార ప్రతినిధి దాసి నాగరాజు, జిల్లా పర్యావరణ కోఆర్డినేటర్ పద్మ ప్రసాద్, నిజాంపేట ప్రధాన కార్యదర్శి సచిన్, వైస్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, వెంకటేష్ , సెక్రెటరీ సతీష్ కృష్ణ, కౌశిక్ నాయుడు, బీజేవైఎం ప్రెసిడెంట్ రాజేష్ ముదిరాజ్, ఐటీ సెల్ కన్వీనర్ కిషోర్, ఎక్స్ సర్వీస్ సెల్ కన్వీనర్ ఈశ్వరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గాజులరామరంలో -కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ పరిధిలో ప్రముఖ రాష్ట్రీయవాది గొప్ప విద్యావేత్త భారతీయ జనసంఘ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా పూలమాలలువేసిఘననివాళు లర్పించినబిజెపినాయకులుగాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి ,డివిజన్ అధ్యక్షులు సాయినేత, నరేష్ గౌడ్ వీరాచారి లక్ష్మణ్ తదితర బిజెపి నాయకులు ప్రెస్ నోట్జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఘన నివాళికుత్బుల్లాపూర్లోని ఉషోదయ టవర్స్లో జన్ సంఘ్ వ్యవస్థాపకులు, దేశభక్తుడు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . కుత్బుల్లాపూర్లో ప్రముఖ నాయకులు పి.లక్ష్మిపతిరాజు, కంది శ్రీరాములు, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కత్తి భీమరాజు, బైండ్ల రాము, చిన్నస్వామి, సుఖ్ రామ్ కచ్వా తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ,దేశ సమగ్రతకు ప్రాణత్యాగం చేసిన డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశభక్తికి ప్రతీక. ఆయన ఆశయాలను అనుసరించి దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి” అని పేర్కొన్నారు

# షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

■ హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, నవభూమి, జూలై 6-** ఉప్పల్ సర్కిల్ చిల్కానగర్ డివిజన్లో షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, వివిధ పార్టీల నాయకులు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ శాఖల్లో కేంద్రం మంత్రిగా పనిచేసిన అనుభవశాలి అని తెలిపారు. ఇలాంటి మహనీయులను స్మరించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులైన జెల్లీ మోహన్, పిట్టల నరేష్, ఈరెల్లి రవిందర్, మాస శేఖర్, గుడి మధుసూదన్ రెడ్డి, జగన్, సంఘం ప్రతినిధులు కొండ్ర రాముల, రామ్చర్ల బలరాం, పల్లె నర్సింగ్ రావు, నీరుడు అంజన్ కుమార్, పల్నాటి డేవిడ్, అంతగల్ల అశోక్, మారపాక సాయిలు, చంద్రయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

## మొహర్రం,పీర్ల పండుగలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ కట్ట మైసమ్మ బస్తి లో ఈరోజు పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరిలి ఈ కార్యక్రమంలో జిల్లా మోర్చా ఓబిసి ఉపాధ్యక్షులు లక్కో జి మురళీకృష్ణ పల్లపు శ్రీను మధు అంబదాస్ మహేందర్ రెడ్డి మహేష్ పాల్గొన్నారు

## మొహర్రం పీర్ల పండుగలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరిగిన మొహర్రం పీర్ల పండుగ కార్యక్రమంలో పాల్గొన మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు







## ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల హామీలు నెరవేర్చనప్పుడు ప్రజలు తిరుగుబాటు చేస్తారు

■ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల హామీలు నెరవేర్చనప్పుడు ప్రజలు తిరుగుబాటు చేస్తారని పార్లమెంటు సభ్యులు ఈటెల రా జేందర్ చెప్పారు. ఆదివారం హిందూ స్మశాన వాటిక లో అక్రమ డంపింగ్ యార్డ్ ను తీసివేయాలని ప్రజల ఆరోగ్య సమస్యలపై వెనక్కి తగ్గేది లేదని ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల హామీలు నెరవేర్చనప్పుడు ప్రజలు తిరుగుబాటు చేస్తారని పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. హైదరాబాద్ నియోజకవర్గ కంటెస్టెంట్ అభ్యర్థి మాధవి లత కూడా





డంపింగ్ యార్డ్ పరిసరాలు పరిశీలించారు ఆమె కూడా కొన్ని రోజులు వేచి చూసి తాడోపేడో తేల్చు కుంటామని గట్టిగా వాదించారు ఎలాంటి దీక్ష కైనా పిలిచిన వెంటనే హాజరవుతానని దీక్షలో పాల్గొంటానని వారికి హామీ కల్పించారు ఈ కార్యక్రమంలో 50 కాలనీల ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు

## తిరుమల ఎంక్లేవ్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

■ మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని తిరుమల ఎంక్లవ్ లో అసోసియేషన్ సభ్యుల ఆందోళనలు నిజమైనవని మరియు ప్రాధాన్యతా క్రమంలో, అవసరమైన రోడ్డు పనులు మరియు పార్క్ పునరాభివృద్ధిని త్వరగా మంజూరు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను తీసుకుంటామని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ హామీ ఇచ్చారు. ఆదివారం తిరుమల ఎన్క్లేవ్ రెసిడెంట్స్ అసోసియేషన్ సభ్యుల అభ్యర్థన మేరకు, నేను కాలనీని సందర్శించి రోడ్ నంబర్ 3 మరియు 4,



అలాగే కాలనీ పార్క్ ప్రాంతాన్ని కవర్ చేసే పాదయాత్రలో పాల్గొన్నానని అని చెప్పారు. ఈ సందర్శనలో, నివాసితులు సిసి రోడ్ల అత్యవసర అవసరాన్ని మరియు కాలనీ పార్క్ మరియు పిల్లల ఆట స్థలం యొక్క పునరుద్ధరణను హైలైట్ చేశారు. దీనిని దాదాపు 10 సంవత్సరాల క్రితం మొదట అభివృద్ధి చేశారు. రైల్వే కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ యొక్క రెహమాన్ , హరి కృష్ణ, రాజు, శ్రీనివాస్, హర్ష, రజని, నర్శిమ్ము, మౌనిక, శైలజ మొదలైనవి. కాంగ్రెస్ క్యాడర్ సురేందర్ రెడ్డి, శ్రీశైలం, వెంకటేష్, కొండల్ రెడ్డి, సందీప్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రీన్ హిల్స్ హౌసింగ్ కాలనీ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు

**కుత్బుల్లాపూర్ - నవభూమి ప్రతినిధి, జూలై 6:**దుండిగల్ మున్సిపాలిటీ 14వ వార్డుకు చెందిన గ్రీన్ హిల్స్ హౌసింగ్కాలనీరెసిడెన్స్అసోసియేషన్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు దుండిగల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తుడుం పద్మారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్మాట్లాడుతూ సంక్షేమ సంఘాలు అభివృద్ధికి వారదులుగా ఉండాలని, గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్నీ బస్తీలు, కాలనీలలో మౌలిక వసతుల కల్పనలు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామని, రాబోయే రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడుగు వేసేదిలేదని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథాన నిలపడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కస్తూరి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి జీ దామోదర్, కోశాధికారి నర్ర రాజ్, ఉపాధ్యక్షులు డి. రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఎన్.రాజశేఖర్,



ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ నర్రా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, దాసరి నరేష్, టి. అనంత రాములు, పి.రామనర్సింహా రెడ్డి, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** సిఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఈరోజు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ -23వ డివిజన్ లోని ప్రగతి నగర్ అధ్యక్షులు పోచంపల్లి రమేష్ నాగరాజు గార్ల మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు . ఈ కార్యక్రమంలో శివ ప్రసాద్, సోహెల్, వంశీ, మధు, భార్గవ్, ఎస్ తేజ, శ్రీనివాస్, టి పరమేష్, శోభన్, అఖిల్, మహేష్, రాజు, గురువాహీ, పీ నవీన్, రాజేష్, సాయి, రాజేష్, రమేష్ బాబు, సత్యనారాయణ, గాంధీ, మాధవి, సంపత్ రెడ్డి, శ్రీనివాసరాజు, టి గాంధీ, నాని, నాయుడు, నాగేష్, సన్నీ యాదవ్, రాము, నిఖిల్, రాము పాల్గొన్నారు.

## రోడ్లు డ్రైనేజీ శంకుస్థాపన చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని రోడ్డు నం.16 వ వార్డు రాజీవ్ గాంధీ నగర్ లో సీసీ రోడ్ మరియు డ్రైనేజీ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి మున్సిపల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ మరియు డ్రైనేజీ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆగం పండు ముదిరాజ్, నిజాంపేట్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులునాని కాలనీవాసులు పాల్గొన్నారు



కేంద్రమంత్రి బండి సంజయ్ కలిసి బిసి రాష్ట్ర కార్యదర్శి నందనం దివాకర్ తదితరులు. నవభూమి/ కుత్బుల్లాపూర్,

# రెండేళ్లలో రెండు లక్షల మంది ఏఐ నిపుణులు

- ఎమర్జింగ్ టెక్నాలజీ కాదు... అవకాశాల గని
- 'మార్పు'ను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ
- గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐ గా తెలంగాణ
- "తెలంగాణ డేటా ఎక్ఛేంజ్ ప్రారంభోత్సవం"లో మంత్రి శ్రీధర్ బాబు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** రెండేళ్లలో రెండు లక్షల మంది తెలంగాణ యువతను అత్యుత్తమ ఏఐ రంగ నిపుణులుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బుధవారం టీ హబ్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలో తొలి ఏఐ అనుసంధానిత "తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్(టీజీడెక్స్)" ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ప్రస్తుతం ఏఐ అంటే కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ మాత్రమే కాదు. మానవ జీవితాలను ప్రభావితం చేసే శక్తి. కొత్తగా ఎన్నో అవకాశాలు సృష్టించింది. ఈ మార్పును అందిపుచ్చుకుని తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐగా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ ఏఐ స్ట్రాటజీ %డ% రోడ్ మ్యాప్ ను రూపొందించుకుని ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**దేశంలో తొలి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్...**

"ఏఐను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకునేలా... అనేక సమస్యలకు పరిష్కారం చూపించేలా టీజీడెక్స్ పేరిట డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను జైకా సహకారంతో అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని రూపకల్పనలో బెంగళూరు ఐఐఎస్ సీ వ్యూహాత్మక సహకారం అందించింది. ఇది దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్. ఇది కేవలం డేటా ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యాత్మకమైన టెక్ పౌరసత్వానికి బలమైన పునాది. ప్రభుత్వ శాఖలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు, పరిశోధకులు, యువత అంతా ఒకే వేదికపైకొచ్చి ఎన్నో సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు దారి చూపుతుంది. ఇప్పటికే 480కి పైగా డేటాసెట్స్, 3వేలకు పైగా ఏఐ స్టార్టప్స్ ఇందులో భాగస్వామయ్యాయి" అని చెప్పారు.

**ఎవరికీ ప్రయోజనం...**

"టీజీడెక్స్ ద్వారా రైతులకు మేలు చేసే అగ్రిటెక్ స్టార్టప్స్‌కు డేటా లభిస్తుంది. రోగులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖకు అవసరమైన ఏఐ మోడల్స్ ను అభివృద్ధి చేయొచ్చు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కి ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దేలా నూతన ఆవిష్కరణలకు దిక్సూచిగా మారుతుంది. పౌర సేవలను సమర్థవంతంగా ప్రజల ముంగిటకు చేర్చేందుకు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకే దగ్గర సమాచారం అంతా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు మార్గం సుగమం అవుతుంది" అని వివరించారు.

**అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్...**

"టీజీ డెక్స్ లో రాబోయే అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్ ను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పాలనలో ఏఐ వినియోగానికి పెద్ద పీట వేస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం ఆధ్వర్యంలో 30 ఏఐ ఆధారిత ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే నిపుణులను తయారు చేసేలా ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులమ్ ను రూపొందించాం" అని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఐటీ సలహాదారు సాయి కృష్ణ, టీ హబ్ సీఈవో కవికృత్, టీ వర్క్ సీఈవో జోగిందర్, జైకా ప్రతినిధులు టాకూచీ ఠాకూరో, యుషి నగానో తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ గోశాలను ప్రారంభించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్- జూలై 6:(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో వీర హనుమాన్ దేవాలయం ఆవరణలో నిర్వహించిన గాయత్రి హోమం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతనంగా నిర్మించినగోశాలషెడ్డుప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరుణ, ధర్మానికి ప్రతీక గోశాల అని, గోశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కదాతకు నా అభినందనలు అని, వీర హనుమాన్ గోశాల అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వీర హనుమాన్ గోషాల నిర్వహకులు మోహన్, నరేష్, మనోజ్ పటేల్, సురేష్ పటేల్, దీప్తు బాయ్, గుణవంతు భాయ్, చమరం సిరివి, మంగళం సిరివి, రామచందర్ సుతార్, స్థానిక టిఆర్ఎస్ పార్టీ సీనియర్ కుంట సిద్ధి రాములు, సుధాకర్ గౌడ్, కాలే నగేష్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, ఆటో బలరాం,



బీరప్ప, బాల మల్లేష్, శ్రీకాంత్, మోహన్, విజయ్ హరీష్ పాల్గొన్నారు

# గిరి బిడ్డల విద్యా ప్రగతికి ఉద్దీపకం బుక్స్ సక్సెస్

- రెండవ విడత బుక్స్ రిలీజ్
- పిఓ రాహుల్‌పై ప్రశంసల జల్లు

**భద్రాచలం జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ ది మాస్టర్ మైండ్ అనే చెప్పవచ్చు. గిరిజన ప్రాథమిక విద్యపై ఆయన స్ట్రాంగ్ ఫోకస్ పెట్టారు. ఈ దశలోనే సరైన పునాదులు పడాలని సమాలోచనలు జరిపారు. తత్ఫలితమే నూతన పుస్తకాల ఆవిష్కరణ. తొలి దశలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలు భారీ సక్సెస్ అవ్వటంతో రెండవ దశ పుస్తకాలు రెడీ చేసి రిలీజ్ చేశారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు రోజు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ తో కలిసి హైదరాబాదులో ఉద్దీపకం -2 బుక్స్ విడుదల చేశారు. ఇవి ఇక పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి.

**ఉద్దీపకం పుస్తకాలు సక్సెస్-** భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ఇదివరకే ఉద్దీపకం-1 వర్క్ బుక్కులను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు చదువులో వెనుకబడి పోకుండా ఉండేందుకు పిఓ భారీగా కసరత్తులు చేశారు

## మతసామరస్యాన్ని కాపాడాలంటూ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో షర్బత్ పంపిణీ



ఉప్పల్ -నవభూమి- మొహరం పండుగ సందర్భంగా సిఐటియు టీవీ స్టూడియో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో హిందూ ముస్లిం ఐక్యత వర్ధిల్లాలి మతసామరస్యాన్ని కాపాడాలని ప్రజలకు షర్బత్ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఆవాజ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండి గౌస్,ఆటో యూనియన్ నాయకులు ఖైతర్ గౌస్,తేజస్, జాంగిర్,కలీం,మినహాజ్, సల్మాన్,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు,

## కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు పలు ఆహ్వానాలు, వినతులు



కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి) కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే నివాసకార్యాలయంవద్దకుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ను కలిసి పలు ఆహ్వానాలు ,వినతులు అందజేయగా సానుకూలంగ స్పందించారు ఈసందర్భంగావారుమాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

## శ్రీ సాయి సూర్య లోటస్ పాండ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6: మచ్చబొల్లారం డివిజన్ శ్రీ సాయి సూర్య లోటస్ పాండ్ కాలనీ సంక్షేమ సంఘము నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాజు గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, ట్రెజరర్ శ్రవణ్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, కార్యనిర్వాహకులుగా నారాయణ రెడ్డి, సతీష్, ప్రణయ్ గౌడ్, పిక్యానాయక్, సత్యనారాయణ ఎన్నికయ్యారు. కాలనీ అందరం ఉమ్మడిగా కృషి చేసి అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతామని వారు తెలిపారు

# 282 జీవోను వెంటనే రద్దు చేయాలి

- లేబర్ కోడుల అమలుకు ఉత్సాహం చూపుతున్న తెలంగాణ ప్రభుత్వం
- పనిగంటలు పెంచడం కార్మిక విద్రోహ చర్య
- సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6: మోడీ నేతృత్వంలోని ఫాసిస్టు ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడులను వేగవంతంగా అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సాహం చూపుతుందని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా తీవ్రంగా విమర్శించారు. జులై 5న రాష్ట్ర ప్రభుత్వం జీవో 282 ను జారీ చేసిందని, ఇది కార్మిక వర్గానికి చేస్తున్న విద్రోహ చర్యగా అభివర్ణించారు. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ నాలుగో లేబర్ కోడ్లను తీసుకువచ్చి ద్రోహం చేసిందని సందర్భంగా గుర్తు చేశారు. వీటికి వ్యతిరేకంగా జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ జీవో జారీ చేయడం సరికాదన్నారు. అవశేష ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో పాటు తెలంగాణ ప్రభుత్వం పని గంటలు పెంచడం సరికాదన్నారు. ఇప్పటికే కేరళ లెఫ్ట్ ప్రభుత్వం, తమిళనాడు ప్రభుత్వం లేబర్ కోడ్లను అమలు చేయబోమని ప్రకటించాయని, అలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించకపోవడం మోడీ ప్రభుత్వంతో అంటగాగడంలో భాగమేనని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని కార్మిక వర్గం తమ పోరాటాల ద్వారా ఒత్తిడి తీసుకువచ్చి జీవోను ఉపసంహరించుకునేలా కార్యాచరణను తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. కార్మిక వర్గానికి ద్రోహం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఏఐసీసీటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల రాజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పని గంటలు పెంచుతూ తీసుకువచ్చిన జీవో 282 ను ఉపసంహరించుకోవాలని ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఏఐసీసీటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేబర్ కోడులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కాంగ్రెస్ అనుబంధ సంఘం ఐఎన్టీయూసీ పాల్గొంటుందని ఇక్కడ మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు తీరని అన్యాయం చేస్తూ 282 జీవోను తీసుకువచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. మోడీ అడుగులకు మడుగులొత్తుతున్న రేవంత్ రెడ్డి సర్కారు కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. 282 జీవో రద్దుకై పోరాటాలను కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలే నిత్యం..పరిష్కారం దిశగా బస్తీ బాట

- గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్
- బస్తీ బాట"కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీలో పర్యటించిన నెమలి అనిల్ కుమార్



ఉప్పల్ -నవభూమి: "బస్తీ బాట"లి కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఓల్డ్ మల్లాపూర్ లోని పఠాన్ బస్తీ లో ఆదివారం గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించారు.కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడి,ఇంటింటికి తిరిగి ఇప్పటి వరకు అమలు అయిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయో లేదో అని ఆరా తీయడం జరిగింది. అలాగే పథకాలు అందని వారికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రతీ ఇంటికి ఆరు గారంటీలు అందేలా కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్ సి సెల్ అడ్వైసర్ పీజీ.సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి వి.శ్రీనివాస్,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్,వంజాల శ్రీనివాస్,కె.సురేష్ గౌడ్,మల్లాపూర్ ఎస్ టి.సెల్ అధ్యక్షులు మహేష్ నాయక్,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్సు,అశోక్ గౌడ్,జానీ,అక్కుహరి,భాను,భరత్,రఘు,వెంకట్, మహిళా నాయకురాళ్లు ఇంతియాజ్ బేగం,ఇష్రాత్ బానో తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టంపై సమాచార హక్కు పరిరక్షణ సమితి




హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6: సమాచార హక్కు చట్టంపై సమాచార హక్కు పరిరక్షణ సమితి నాయకులు, సభ్యులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు ముదిరాజ్ సూచించారు. హైదరాబాద్లో ఆయన మాట్లాడుతూ యూపీఏ ప్రభుత్వం హయంలో ప్రజల కోసం తీసుకొచ్చిన మంచి చట్టం సమాచార హక్కు చట్టం. ఈ చట్టంపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పాలనలో జరుగుతున్న లోపాలను ఎత్తిచూపడానికి, మనకు ఎదురవుతున్న సమస్యలను సమాచార హక్కు చట్టం ద్వారా నిజమైన సమాచారం తెల్సుకుని ప్రశ్నించవచ్చన్నారు. సమాచార హక్కు చట్టం ను మంచి కోసం ఉపయోగించుకోవాలని, ప్రభుత్వ ధనాన్ని కాపాడేలా, దుర్వినియోగం కాకుండా చూసేందుకు అవకాశం ఉంటుందన్నారు. చట్టంపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులు, సభలు, సమావేశాలు నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి బలోపేతం కోసం త్వరలో అన్ని స్థాయిల్లో కమిటీలు వేయనున్నట్లు చెప్పారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి, సంస్థ సెక్రటరీ జనరల్ డా. పీ.ధర్మరాజు, మేఖల శ్రీహరి, తల్లా నిరంజన్, సందీప్, సాయి పాల్గొన్నారు.

## కాలనీ సంక్షేమ సంఘాలతో యువత భాగస్వామ్యం కావాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్– జూలై 6:(నవభూమి ప్రతినిధి)–** గాజులరామారం డివిజన్ మెట్ కాని గూడ, కృష్ణ మహాలక్ష్మి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానందున్మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో పదిరోజులకు ఒకసారి త్రాగునీటి సరఫరా జరుగుతుందని ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ లో అధికారులతో మాట్లాడుతూ కాలనీలో నీటి ఎద్దడి సమస్య లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... కాలనీ అభివృద్ధిలో యువతరం భాగస్వామ్యంతో వేగవంత అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ సంఘాలు ప్రజాప్రతినిధులకు – ప్రజలకు మధ్య వారధిగా ఉండాలన్నారు. అదేవిధంగా గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వేలాది కోట్లతో అభివృద్ధి పరచామని, రానున్న రోజుల్లో కూడా నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకడిగేసే ప్రసక్తే లేదని, కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని అభివృద్ధిలో అగ్రపదాన నిలపడమే తన ధ్యేయమన్నారు.ఈకార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అధ్యక్షులు బి.అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ, సంయుక్త కార్యదర్శి వి.రమేష్, కోశాధికారి జి. నందీష్కుమార్,ముఖ్యసలహాదారులు నాగరాజు, అనిల్, వంశీ, చంద్రపాల్, రాహుల్ రెడ్డి, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు

## శివాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ – జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ లోని శివుని ఆలయ నిర్మాణం భూమి పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ ప్రెసిడెంట్ కొండల శ్రీనివాస్ రావు ,కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి.లక్ష్మారెడ్డి , దోబీ ఘాట్ ప్రెసిడెంట్ సోమశేఖర్, జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, కమిటీ సభ్యులు బాలయ్య, పురుషోత్తం, వీరయ్య, భగత్ సింగ్ నగర్ శ్రీ వీరాంజనేయ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ వరదరాజు, కాంగ్రెస్ పార్టీ 128 డివిజన్ యూత్ ప్రెసిడెంట్ బాలకృష్ణ,అశోక్,మహిళానాయకురాలు శివకుమారి, మంజు, ఉమా, శారద, మమత కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పండుగ

- కాంగ్రెస్ యాచారం ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- మొహర్రం ఉత్సవాల్లో బట్టు శ్రీనివాస్ అన్నదానం





**ఇబ్రహీంపట్నం, జులై 6 (నవభూమి ప్రతినిధి):** మొహర్రం పండుగ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ యాచారం మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. మొహరం పండుగ ఉత్సాహాల సందర్భంగా రూ. 40 వేలతో యాచారం మండలం మాల్ గ్రామంలో ముస్లిం సోదరులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ మాల్ గ్రామపంచాయతీ ప్రజలకు మొహరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం మొహరం పండుగ డప్పుల చప్పుళ్ళతో ఆటపాటలతో ఇలాగే ఘనంగా జరుపుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. ఇప్పుడు ఉన్నటువంటి రేకుల షెడ్డును పిల్లర్లతో స్లాబు వేయిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే సంవత్సరంలో ఆ స్లాబ్ కింద మొహరం పండుగ వేడుకలు జరిపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్మరాజు జంగయ్య, కప్పాటి యాదయ్య, మారగొని సత్తయ్య, బట్టు యాదయ్య, చెల్లి దేవేందర్, కప్పటి వెంకటేష్, దేరంగుల గండయ్య, దాసరి సాంబయ్య, చిన్నోళ్ల మల్లయ్య, ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన లక్ష్యం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ – జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.అదేవిధంగా దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులుఎమ్మెల్సీనిమర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు. అదేవిధంగా వారి కాలనీలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ పద్మారావు, నాయకులు వెంకటేష్ గౌడ్, జహంగీర్ హాజీ షేక్ అమీన్, నూతన కాలనీ ప్రెసిడెంట్ కస్తూరి అమర్నాథ్, జనరల్ సెక్రటరీ దామోదర్, ట్రెజరర్ నర్రా రాజు, వైస్ ప్రెసిడెంట్ రఘుపతి రెడ్డి, జెనరల్ సెక్రటరీ రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సుధాకర్, నరేష్, రాములు, నరసింహారెడ్డి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ అల్వాల్ అంబేడ్కర్ నగర్‌లో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూలై 6:** దేశ సామాజిక న్యాయం కోసం, సమసమాజ స్థాపనకై కృషి చేసిన, ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, అణగారిన వర్గాల హక్కుల కోసం అ లుపెరుగని, పోరాటం చేసిన,బాబు జగజీవన్ రామ్ 39 వ వర్ధంతిని అంబేద్కర్ నగర్ కాలనీలో ఉదయం గద్దర్ అభిమానుల సంఘం, జజ్జనక కళా మండలి, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమి టి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం,ఎస్సి ఎస్టీ బిసిముస్లిం ఫ్రంట్, డా"బి.ఆర్.అంబేద్కర్ నేషనల్ ఎస్సి ఎస్టీ ఫెడరేషన్ న్యూ ఢిల్లీ,ఆధ్వర్యంలో జరిగింది,ఈ కార్య క్రమంలో వచ్చి న పెద్దలు బాబూజీ గురించి అనేక వి షయాలు మాట్లాడారు. సి.యల్.యా దగిరి, జి. రాజయ్య, రైల్వే బాలరాజు, సి.యల్. క్రిష్ణ,డప్పుఆనంద్,బి.రామ క్రిష్ణ,మూర్తి, ప్రసాద్, కే.శ్రీనివాసు,దా సు,రాజు,సాయి,నరసింహ, మొదల గువారు పాల్గోని ఘనమైన నివాళు లు అర్పించినారు.



## త్యాగానికి ప్రతీక మొహర్రం : రామన్నగారి రాఘవేందర్ గౌడ్



**మేడ్చల్- జూలై 6:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపాలిటీ లో కటికే సాదుల్ల కిషన్ వంశీయులు నెలకొల్పిన హజ్రత్ ఇమామ్ కసిమ్ అలియబాస్ మౌలాలి బర ఇమామ్ పిర్లని కాంగ్రెస్ నాయకులురామన్నగారి రాఘవేందర్ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహెూన్నత త్యాగానికి ప్రతీక మొహర్రం పండుగ అన్నారు. ఇస్లాం ధర్మ సంస్థాపన కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇమామ్ హుస్సేన్ మరియు తన అనుచరులు చేసిన మహెూన్నత త్యాగాలనుస్మరించుకుంటూ ఈ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని కుల, మతాలకు అతీతంగా హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని జర్పుకునే పండుగ మొహర్రం అన్నారు

## స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేటలో వేంచేసి ఉన్న శ్రీ సీతారమచంద్రస్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి పండుగ సందర్బంగా స్వామివారికి చందన అలంకారం, లక్ష తులసి అర్చన ఎంతో విశేషంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త అయినట్టువంట ి కొలను శ్రీనివాసరెడ్డి పాల్గొని స్వామివారికి విశేషమై నటువంటి పూజలు నిర్వహించారు. కొలను శ్రీనివాసరెడ్డి కి ఆలయ ప్రధాన అర్చకులు బదరినారాయణాచార్యులు, తిరుమల ఆగమ పండితుడు అయినట్టు వంటి శేష సాయి, వెంకట ర మణచార్యులు వేద ఆశీర్వచనలు అందించారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చేతుల మీదుగా లూమన్ స్టూడియో ప్రారంభం

**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)-** జీడిమెట్ల డివిజన్ ప్రాగా టూల్స్ కాలనీ నందు అభిషేక్, రాకేష్, ఆశితోష్ ల నిర్వహణలో నూతనంగా ఏర్పాటు చేసిన లూమన్ స్టూడియో ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది మనలోని మేధో సంపత్తిని, మనలో నిహవ భావాలను తెలియజేసేదని గొప్ప కల అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, యేసు, బిఎస్ఆర్ నాని తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే భారతదేశం ప్రజాస్వామ్యంలో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచింది

■ వెలిమినేటి సురేష్ జనరల్ సెక్రటరీ, యువజన కాంగ్రెస్ ఇంచార్జీ వీరప్ప





**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 221వవారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ రోజు ముఖ్యఅతిథిగా వెలిమినేటి సురేష్ జనరల్ సెక్రటరీ, యువజన కాంగ్రెస్, తెలంగాణ రాష్ట్రం ఇంచార్జ్, యువజన కాంగ్రెస్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సురేష్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశం ప్రపంచం తో పోటీ పడుతుంది అంటే అది డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే అని తెలియజేసారు. బాబాసాహెబ్ కొని వర్గాల కోసం మాత్రమే రాజ్యాంగం రాయలేదు, భారత దేశం లో ఉన్న సబండ వర్గాల కోసం రాసి, దేశ ప్రగతికోసంరాసారుఅనితెలియజేసారు. అందరూ కూడా భారత రాజ్యాంగాన్ని అనుసరించు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఏ ఒక్కరు కూడా ఒకరికంటే ఎక్కువ, ఏ ఒక్కరు ఒకరికంటే తక్కువ కాదు అందరూ కూడా సమానమే అని తెలియజేసారు. ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలుతెలిపారు.ఈ రోజు బాబు జాగ్జీవన్ రామ్ గారి 39వ వర్ధంతి సందర్బంగా ఈరోజు ఆ మహనీయుడి వర్ధంతి చేయడం జరిగింది. సురేష్ నాయక్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అరుణ్ కుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ చరిత్రను తెలియజేయటం జరిగింది. ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జీవన్ రామ్ పుట్టారు. ఆయన తండ్రి శోబీరామ్, తల్లి వసంతిదేవి. బీహార్లోని షాహాబాద్ (ఇప్పుడు భోజ్పూర్) జిల్లాలోని చంద్వా అనే చిన్న గ్రామంలో ఆయన జన్మించారు. శోబీరామ్ మొదట బ్రిటీష్ సైన్యంలో ఉద్యోగం పొందినా వలస పాలకుల విధానాలు నచ్చక ఉద్యోగానికి స్వస్తి పలికి. సొంత గ్రామమైన చాంద్వాలో తమకున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తూ నమ్మిన సిద్ధాంతాల ప్రకారం తన కొడుకులను ఆయన తీర్చిదిద్దారుమానవతావాదం, ఆదర్శవాదం మొదలైన విలువలను జగ్జీవన్ రామ్ తండ్రి నుంచే నేర్చుకున్నారు. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన జగ్జీవన్ రామ్ కుటుంబం ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంది. తల్లి వసంతి దేవి వాటన్నింటినీ ఎదుర్కొంటూ జగ్జీవన్ రామ్ చదువుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేశారు. ఇదే సమయంలో జగ్జీవన్రామ్కు కుల వివక్ష, సామాజిక అసమానతలకు సంబంధించిన ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయి. వాటికి వ్యతిరేకంగా చిన్నప్పటి నుంచి ఆయన పోరాటం చేయడం మొదలుపెట్టారు. ఆయన చదువుకున్న పాఠశాలలోనే మొదటిసారిగా అంటరానితనాన్ని అనుభవిం చాడు. పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి సదుపాయాన్ని కల్పిస్తూ రెండు కడవలపై 'హిందూ పానీ', 'ముస్లిం పానీ' అని రాసి ఉంచేవారు. అయితే జగ్జీవన్ రామ్ హిందూ పానీలో మంచినీరు తాగారని హిందూ విద్యార్థులు ఆ కుండలోని నీరు త్రాగేవారు కాదు. ఈ ఉదంతంతో ఆగ్రహించిన బాబు ఒక రాయి విసిరి ఆ కుండను ముక్కముక్కలు చేశాడు. అప్పుడుఆపాఠశాలప్రధానోపాధ్యాయుడు 'హరిజన పానీ' అనే మరో కుండను ఏర్పాటుచేశాడు. జగ్జీవన్ రామ్ ఆ కుండని కూడా పగులకొట్టాడు. ఇక చేసేదేమీలేక ఆ పాఠశాల వారు ఒకే కుండను ఏర్పాటుచేశారు. ఈ సంఘటనలో జగ్జీవన్ రామ్ గెలిచినా ఆయన గుండె ఆవేదనతోనూ, కోపంతోనూ నిండిపోయింది. ఆ అనుభవాలే ఆయన దళిత జనుల జాగృతివైపు ముందుకు సాగడానికిప్రేరణనిచ్చాయి.

1935 అక్టోబర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాదనలు వినిపించారు. బ్రిటిష్ అధికారులపై అసమ్మతి చర్యలతో 1940లో అరెస్ట్అయ్యారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తెచ్చారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ(ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా, 1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశాడు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు. కాంగ్రెస్ఇందిరా పార్టీ అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. 1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకుపైగా చట్ట సభ సభ్యుడిగా కొనసాగడం ప్రపంచ రికార్డు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. దేశంలో ఎక్కువ కాలం పనిచేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయనరికార్డుసృష్టించారు.అంటరానితనానికి వ్యతిరేకంగా, సామాజిక సమనాత్వానికి మద్దతుగా ఆయన ఎంతో పోరాడారు. చిన్నతనం నుంచి తనకు ఎదురైన అంటరానితనం, కుల వివక్ష, సామాజిక అసమానతపై నిరసన గళాన్ని వినిపిస్తూ వచ్చారు. సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటాలు చేశారు. అణగారిన వర్గాల్లోసమానత్వాన్నిప్రోత్సహించాలనే తపనకు ఆజ్యం పోశాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్.

ఈ రోజు సూక్తి యం.భరత్ చెప్పారు : పౌరుని నైతిక అభివృద్ధి దేశ నిజమైన అభివృద్ధి అని అంబెడ్కర్ మాటలు గుర్తుచేశారు. ఈ కార్యక్రమం లో మేకల దాస్అద్యేక్షులు, అంబేద్కర్ యువజన సంఘం, కే.నర్సింగ్ రావు అధ్యక్షులు, గంగపుత్ర సంఘం, కె సత్యం, చల్లాపురం నారాయణ, మీసాల రాజేష్ కుమార్ అద్యేక్షులు, ఎస్సి సెల్, పోచారం మున్సిపాలిటీ, బి సంజీవ్ రెడ్డి, ఎస్ శ్రీకాంత్, జి సల్మాన్ రాజ్, బి మణికెంతన్ రెడ్డి, కె వినోద్ కుమార్, క్రాంతి గౌడ్, గంగారాం ఆంజనేయులు, ఎస్.కృష్ణం రాజు, బి.గణేష్ గౌడ్, సి.నిఖిల్, ఇ విష్ణు, డి.భరత్, జె అఖిల్, లలిత్ తదితరులు పాల్గొన్నారు

## మాల మహానాడు ఆధ్వర్యంలో బియ్యం అందజేత

**బూర్గంపాడు జులై 6 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన కొమరం రాముడు తల్లి కొమరం ఆదెమ్మ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పిల్లి రవివర్మ కొమరం రాముడు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆదివారం నాడు మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, పిల్లి రవివర్మ, ఆధ్వర్యంలో నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యం బ్యాగులను తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు పిల్లి రవివర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన గద్దల గౌతమ్, గుగులోత్ మధు వర్మ, ఎస్.కె ఫయాజ్, పెరుమళ్ళ సురేష్, బి ర్ స్ మాజీ వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, బత్తుల రమేష్, కాష్మల్ల రవిబాబు, గొర్రె



ముచ్చు శ్రీకాంత్ ల సహకారంతో బియ్యంను అందజేశామని తెలిపారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా

# ప్రజల కోసం నిటారుగా నిలబడతాం

- మా సంక్షేమ పథకాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాల ఆందోళన
- రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి ఇల్లు, ఆత్మగౌరవమే లక్ష్యం
- ఇందిరమ్మ ఇళ్ల కోసం ఒక్క ఏడాదిలో 22 వేల కోట్లు ఖర్చు చేయడం దేశంలోనే ఓ రికార్డు
- పుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకు సంక్షేమ పథకాలు
- ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలతో పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి, కుట్రలు పన్నుతున్నాయి... ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం నిటారుగా నిలబడి పని చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిరలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రంలో కోటి పది లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధిడి వరకూ ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం కేవలం ఏడాదిన్నర కాలంలోనే అందించాం అన్నారు. ప్రజల అవసరాలను ఓట్లుగా మార్చుకొని గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు వారి అవసరాలు తీర్చుకున్నారు తప్ప ప్రజల ఇబ్బందులు తీర్చలేదని డిప్యూటీ సీఎం ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. 10 సంవత్సరాలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్లకు బిల్లులు కూడా మంజూరు చేయలేదని, పాలకులుగా విలాసవంతమైన జీవితాలు గడిపారు రాష్ట్రం పై పడి దోచుకున్నారు తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోలేదు అన్నారు. టిఆర్ఎస్ నేతలు 10 సంవత్సరాల పాలనా కాలంలో పేదలకు ఇల్లు కడితే ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల కోసం వేల కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం ఏర్పడేది కాదు అన్నారు. పది సంవత్సరాలు ఈ రాష్ట్రంపై పడి దోచుకుంది కాక రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టి లక్షల కోట్లు అప్పులు తెచ్చారు, వారు తెచ్చిన అప్పులకు పది సంవత్సరాల తరువాత చెల్లింపులు చేసేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈరోజు వారు తెచ్చిన అప్పులకు అసలు, వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని డిప్యూటీ సీఎం వివరించారు. చిన్నాభిన్నమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఒకటి తర్వాత ఒకటి సంక్షేమ పథకాన్ని అమలు చేసుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ రోజుకు 18 గంటల పాటు పనిచేస్తూ రూపాయి రూపాయి పోగు చేసి ప్రతి పైసా పేదల కోసం ఖర్చు పెడుతున్నాం అన్నారు. గత దశాబ్ద కాలంగా ఇళ్ల కోసం పేదవారు కళ్ళు కాయలు కాసేలా చూసిచూసి అలసిపోయారు, ఇందిరమ్మ ప్రభుత్వం వస్తేనే ఇంటి కల నిజమవుతుందని ప్రజా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని తెలిపారు. ప్రజలు కోరుకున్న విధంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే ఒక్కో ఇంటికీ 5 లక్షల రూపాయలు ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో నాలుగున్నర లక్షల ఇళ్లను ఈ ఏడాది నిర్మిస్తున్నాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం మొదటి ఏడాది 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నాం పేదల ఇళ్ల కోసం ఒక ఏడాదిలో ఇంత పెద్ద మొత్తంలో దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం లేదని తెలిపారు. మనసున్న ప్రభుత్వం పేదల బాధలను అర్థం చేసుకొని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులకు మాత్రమే కాకుండా నిజమైన పేద వాళ్ళందరికీ ఇల్లు నిర్మించి ఇస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమం ఒక్క రోజులో తీసుకుంది కాదు అన్నారు, ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుడు హోదాలో సీఎం రేవంత్ రెడ్డి కొన్నిచోట్ల పాదయాత్ర మరికొన్ని చోట్ల బహిరంగ సభలు నిర్వహించగా, ప్రతిపక్ష నేతగా తాను ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నాలుగు నెలలపాటు పీపుల్స్ మార్చి పేరిట నడివేసవిలో సుదీర్ఘ పాదయాత్ర చేశానని ఆ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేక పేదలు పడుతున్న బాధలు గుర్తించి నిజమైన పేదలందరికీ ఇల్లు నిర్మిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. పేదవాడు ఇల్లు కట్టుకోవడం అనేది ఓ సుదీర్ఘ కల, కొద్దిమంది ఈ కల నెరవేరకుండానే ప్రాణాలు కోల్పోయారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. అందుకే ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు లేని పేదవారు ఏ ఒక్కరూ ఉండకూడదని, ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో బతికేందుకు ఎన్ని వేల కోట్లు అయినా ఖర్చు పెట్టేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇల్లు లేని పేదలు, కూలీలు తాత్కాలిక నివాసాలకు కిటికీలు, తలుపులు లేకుండా పడిన ఇబ్బందులను పాదయాత్ర సమయంలో తన చేయి పట్టుకుని చూపించిన ఉదంతాలను తాను ఇంకా మరవలేదు అన్నారు. తలుపులు కిటికీలు లేక బడికి పోయిన బిడ్డ కోసం వండిన అన్నాన్ని కుక్కలు తిని పోయిన దయనీయమైన పరిస్థితులను తన పాదయాత్ర సమయంలో పేదలు వివరించిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.ప్రజల అవసరాల ఎ జెండాగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుంది రాష్ట్రంలో కోటి 12 లక్షల కుటుంబాలు ఉండగా 93 లక్షల కుటుంబాలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం అన్నారు. రేషన్ బియ్యం వండుకునేందుకు పేదల కోసం 500 కే గ్యాస్ సిలిండర్ అందజేస్తున్నామని, పేదవారిపై భారం పడకుండా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పంపిణీ చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న పని చేసుకునే ఓపిక ఉన్న వారి కోసం ఉపాధి కార్డు ఇచ్చి 100 రోజుల పని కల్పిస్తున్నాం, ఇంట్లో చదువుకునే పిల్లలు ఉంటే రెసిడెన్షియల్ విద్యార్థులకు 40 శాతం డైట్ 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంచామని తెలిపారు.



## ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు

# ఇస్తున్నాం

- ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నాం రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేలు ఇళ్లు ఇస్తున్నాం గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదు నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే లక్ష్యం ఏకాదశి రోజున పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నాం మీ ఓటు వృధా కానివ్వను అని మాటిచ్చా ఆర్థిక మంత్రి గా ఉండి ప్రతి రూపాయి పోగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నాం రాష్ట్రంలో1 కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే రేషన్ కార్డు ఉన్న 95 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నాం 13 వేల 500 కోట్ల రూపాయల తో సన్నబియ్యం కోసం కేటాయించాము ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం 21వేల 500 కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చాము గత ప్రభుత్వం లో మహిళలకు వడ్డీలేని రుణం ఇవ్వలేదు. ఆరువేల కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి చెల్లించింది. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం 21 వేల కోట్ల రూపాయలు మూడు నెలల్లోనే రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ఇచ్చిన చరిత్ర మాది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి సంవత్సరానికి 12 వేలు ఇవ్వబోతున్నాం. ప్రభుత్వం ఏర్పడినక 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాము.ఇంకా ముప్పై వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు మేము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయలేదు.గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలి. ప్రజలకు జవాబుదారీ తనంగా ప్రభుత్వం ఉంది. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ వస్తే కరెంటు రాదు అన్నారు,కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్. ఏ రాష్ట్రంలో ఇలాంటి పథకాలు లేవు. 17,500 కోట్ల రూపాయలు వ్యవసాయానికి వాడే విద్యుత్ కి చెల్లిస్తున్నాం. మీకు మిగిలే డబ్బులతో మీ పిల్లలను చదివించుకుంటారని ఆర్టీసీ కి మేమే చెల్లిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం లో అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్ గా తీసుకుంటున్నాయి. మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నాం.వచ్చే సంవత్సరం నాటికి పూర్తి అవుతుంది.. పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆనాడు చట్ట సభలోనే చెప్పా. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలి. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలి

